## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి: 02 సంచిక : 360 ఆదివారం, మార్చి 24, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల : 2






## కవిత మేనల్లుడి చుట్టూ బిగుస్తోన్న ఉచ్చు

ఢిల్లీ: దేశంలో సంచలనంగా మారిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో మరో కొత్త పేరు తెరపైకి వచ్చింది. అతనెవరో కాదు.. ఇప్పటికే అరెస్ట్ అయి ఈడీ కస్టడీలో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు అత్యంత దగ్గరి బంధువు మేకా శరణ్. కవిత ఇంట్లో జరిగిన సోదాల్లో శరణ్ ఫోన్ లభ్యం అయింది. దీంతో సౌత్ గ్రూప్ లాబీ డబ్బు లావాదేవీల్లో శరణ్‌దే కీలక పాత్ర ఉన్నట్లు ఈడీ భావిస్తోంది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవిత మేనల్లుడు మేకా శరణ్ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. మేకా శరణ్‌ను ప్రశ్నించేందుకు పిలిస్తే రావడం లేదని ఈడీ చెబుతోంది. ఏడు రోజుల కవిత విచారణకు సంబంధించి పలు కీలక వివరాలను రిమాండ్ పిటిషన్‌లో వెల్లడించింది. 'ఏడు రోజుల రిమాండ్‌లో కవిత.. నాలుగు స్టేట్మెంట్లపై ప్రధానంగా ప్రశ్నించాం. ఫోన్‌లోని డేటా ఎందుకు డిలీట్ చేశారని అడిగాము. ఆదాయపు పన్ను వివరాలు, బంధువుల వ్యాపారాల వివరాలు అడిగాం. మేకా శరన్ వివరాలు అడిగితే 'నాకు తెలియదు'అని కవిత చెప్తున్నారు. ఢిల్లీ లిక్కర్ కేసులో సంపాదించిన అక్రమ సొమ్మును కవిత బంధువు మేక శరణ్ బదిలీ చేశారు. ఇండోస్పిరిట్ ద్వారా ఈ అక్రమ సొమ్ము సంపాదించారు. కవిత, మాగుంట శ్రీనివాస్ రెడ్డి, సమీర్ మహేంద్ర కలిసి కుట్రపన్ని ఇండో స్పిరిట్ ద్వారా అక్రమ సొమ్ము లావాదేవీలు చేశారు. మేకా శరన్ ఈడీ ముందు హాజరు కావాలని ఫోన్ చేస్తే సహకరించడం లేదు. అందుకే ఆయన ఇంట్లో సోదాలు జరుగుతున్నాయి. ఈ విషయంలో సమీర్ మహేంద్రను కూడా ఇంటరాగేషన్ చేయబోతున్నాం. మేకా శరణ్‌కు అక్రమ సొమ్ము ఎలా బదిలీ చేశారు, వినియోగించారు అనేది తెలుసుకోవాలి. కొత్తగా వెలుగు చూస్తున్న ఈ విషయాల నేపథ్యంలో కవితను మరింత విచారణ చేయాలి' అని ఈడీ రిమాండ్ పిటిషన్‌లోని కీలక విషయాలు వెల్లడించింది.

# లోక్‌సభ ఎన్నికలపై అధికార కాంగ్రెస్ ప్రత్యేక దృష్టి

**14 స్థానాల్లో గెలుపే లక్ష్యంగా ప్రణాళిక.. పార్లమెంట్, అసెంబ్లీ, పోలింగ్ బూత్‌స్థాయిలో కమిటీలు**

**బూత్ కమిటీల్లో కీలకంగా పనిచేసే వారికే ఇందిరమ్మ కమిటీల్లో ప్రాధాన్యం**

**అందుబాటులో ఉన్న నేతలతో సమావేశమైన సీఎం రేవంత్**



హైదరాబాద్: లోక్‌సభ ఎన్నికల్లో 14 స్థానాల్లో గెలుపే లక్ష్యంగా అధికార కాంగ్రెస్ పార్టీ వ్యూహాలు రచిస్తోంది. దీనికోసం మూడంచెల్లో సమన్వయం చేసుకునే విధంగా ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయనుంది. లోక్‌సభ, అసెంబ్లీ స్థానాల వారీగా, పోలింగ్ బూత్‌స్థాయిలో ఈ కమిటీలను నియమించి, సమన్వయంతో ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించింది. ఈ మేరకు శుక్రవారం అందుబాటులో ఉన్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమై దిశానిర్దేశం చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో ముఖ్య నాయకులందరూ కలిసికట్టుగా పనిచేయా లని, బాధ్యతలు పంచుకోవడంతో పాటు కార్యకర్త లకు వెన్నంటి నిలవాలని సూచించారు. గత ఎన్ని కల్లో విజయతీరాన్ని చేర్చిన మల్కాజిగిరి మోడ ల్‌ను రాష్ట్రమంతటా అనుసరించాలని నిర్దేశించారు.

### ఒకట్రెండు రోజుల్లో కమిటీలు

లోక్‌సభ ఎన్నికల్లో మూడు స్థాయిల్లో నియమించనున్న కమిటీలను ఒకట్రెండు రోజుల్లో పూర్తి చేయనున్నట్టు గాంధీభవన్ వర్గాలు వెల్లడించారు. ప్రతి లోక్‌సభ నియోజకవర్గంలో ఏఐసీసీ పరిశీల కులతో పాటు ఆ నియోజకవర్గంలోని ముఖ్యనేత లు సభ్యులుగా ఉంటారు. ఆ సెగ్మెంట్ పరిధిలోని అసెంబ్లీ స్థానాల్లో ఎమ్మెల్యే, లేదంటే నియోజకవర్గ ఇన్‌చార్జ్, మండలాల వారీగా ముఖ్యనేతలు ఉంటారు. ఇక, పోలింగ్‌బూత్ స్థాయిలో నియమించే కమిటీల్లో ప్రతి బూత్ నుంచి ఐదుగురు చురుకైన కార్యకర్తలకు అవకాశం కల్పిస్తారు. ఈ కమిటీ సభ్యులకే ఓట్లు వేయించే బాధ్యత కూడా అప్పగి స్తారు. ప్రతి బూత్‌లో వచ్చే ఓట్లను బూత్ కమిటీ సభ్యుల పనితీరుకు ప్రాతిపదికగా తీసుకొని త్వర లో నియమించే ఇందిరమ్మ కమిటీల్లో వారికి ప్రాధాన్యం ఇస్తారు. గ్రామస్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, లబ్ధిదారుల ఎంపిక పర్య వేక్షణ బాధ్యతలను ఈ ఇందిరమ్మ కమిటీలకే అప్ప గిస్తారు. ఈ నేపథ్యంలో పోలింగ్ బూత్‌స్థాయిలో నియమించే ఐదుగురు సభ్యుల పనితీరు కీలకం కానుంది.

### సన్నాహక సమావేశాలు

లోక్‌సభ ఎన్నికలకు సన్నాహక సమావేశాలు నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఈ సమావేశాలు వచ్చే వారంలో ప్రారంభమవుతాయి. ఈ సమావేశాల్లో ఆయా పార్ల మెంట్ నియోజక వర్గాలకు ఇన్‌చార్జ్‌లుగా ఉన్న మంత్రులతోపాటు అభ్యర్థులు, ఎమ్మెల్యేలు, నామినేటెడ్ పదవులు పొందిన నాయకులు, జిల్లా పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నేతలు, కార్యకర్తలు, పార్టీ బూత్ స్థాయి ఏజెంట్లు పాల్గొంటారు. ఈ సమావేశాల్లోనే పార్లమెంట్ స్థాయిలో అనుసరించాల్సిన ఎన్నికల వ్యూ హం నిర్ణయిస్తారు.



## లిక్కర్ పాలసీ కేసులో కాంగ్రెస్, రేవంత్ చెరోదారి

### మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్: మద్యం పాలసీ కేసులో ఈడీ, సీబీఐ వ్యవహరిస్తున్న తీరుపై కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ వైఖరికి పూర్తి వ్యతిరేకంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. రేవంత్ కాంగ్రెస్ ప్రతినిధిగా వ్యవహరిస్తున్నట్లు ఏ కోశానా కనిపించడం లేదని, బీజేపీకి బీ టీమ్ లీడర్‌గా ఆయన వైఖరి కనిపిస్తోందని అన్నారు. ఖర్గే, రాహుల్ నాయకత్వంలో రేవంత్ పనిచేయడం లేదని, కాంగ్రెస్ విధానాలకు వ్యతి రేకంగా బీజేపీకి, మోదీకి అనుకూలంగా పనిచేస్తు న్నారని మరోసారి స్పష్టమైందని పేర్కొన్నారు. 'మద్యం పాలసీ కేసు విషయంలో ఇన్నాళ్లుగా మేము చెపుతున్న విషయాలనే తాజాగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ ముఖ్య నేత రాహుల్ గాంధీ చెప్తున్నారు. మోదీ ప్రభుత్వం కేంద్ర దర్యాప్తు సంస్థలను తమకు అనుకూలంగా మార్చుకుంటోంది. వాటిని అడ్డుపెట్టుకుని లిక్కర్ స్కామ్ పేరుతో రాజకీయ వేధింపులకు పాల్పడుతోందని మేము చెప్తూ వస్తున్నాం. ఇన్నాళ్లుగా మే ము చేస్తున్న వాదనను ఏఐసీసీ కూడా బలపరిచింది. లిక్కర్ స్కామ్ పూర్తిగా కల్పితమని, కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను ఉపయోగించి రాజకీయ ప్రత్యర్థులపై తప్పుడు కేసులు పెడుతూ అక్రమ అరెస్టులు చేస్తోందని స్వయంగా ఖర్గే, రాహుల్ గాంధీ ఆరోపించారు. కానీ తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మాత్రం ఏఐసీసీ వైఖరికి విరుద్ధంగా మాట్లాడుతు న్నారు' అని హరీశ్ అన్నారు. 'రేవంత్ రెడ్డి కాంగ్రెస్ మనిషి కాదని, ఆర్ఎస్ఎస్ భావజాలం ఉన్న మోదీ మనిషి అని మేము ముందు నుంచీ చెప్తున్నాం. రేవంత్ చేస్తున్న వ్యాఖ్యలు ప్రస్తుతం మా విమర్శలను నిజమని రుజువు చేస్తున్నాయి. కాంగ్రెస్‌లో ఉన్నాననే విషయం కూడా మరచిపోయి బీఆర్ఎస్‌ను రాజకీయంగా ఇబ్బంది పెట్టేందుకు రేవంత్‌రెడ్డి బీజేపీ తరపున వకాల్తా పుచ్చుకు న్నారు'అని హరీశ్‌రావు విమర్శించారు.



## ఎంత ఆవేదన చెందితే ఇలా ప్రాణాలు తీసుకుంటారో తెలుసా?: చంద్రబాబు

ఉమ్మడి వైఎస్సార్ కడప జిల్లా రాజంపేట నియోజకవర్గంలో ఓ చేనేతకారుడి కుటుంబం బలవన్మరణం చెందిన ఘటనపై టీడీపీ అధినేత చంద్రబాబు స్పందించారు. ప్రభుత్వ దాష్టీకానికి ఓ చేనేత కుటుంబం బలైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ నేతల కబ్జాకాండ నిండు కుటుంబం ఉసురు తీసిందని మండిపడ్డారు. కబ్జారాయుళ్లతో పోరాడలేక బీసీ కుటుంబం ప్రాణాలు తీసుకుందని చంద్రబాబు పేర్కొన్నారు. మాటలకందని విషాదం ప్రతి ఒక్కరినీ ఆందోళనలో పడేస్తోందని తెలిపారు. ఒంటిమిట్ట మండలం మాధవరంలో జరిగిన ఈ ఘటనకు సీఎం ఏం చెబుతారు? అంటూ ప్రశ్నించారు. ఎంత ఆవేదన చెందితే ఇలా ప్రాణాలు తీసుకుంటారో తెలుసా? అని నిలదీశారు. సొంత జిల్లాలో జరిగిన ఘటనపై జగన్ తక్షణమే స్పందించాలని, ఆత్మహత్య ఘటనకు బాధ్యుతలపై కఠిన చర్యలు తీసుకోవాలని చంద్రబాబు డిమాండ్ చేశారు.

## గుజరాత్‌లో బీజేపీకి బిగ్ షాక్..

**వడోదర లోక్‌సభ అభ్యర్థి రంజన్ భట్ ఎన్నికల్లో పోటీకి విముఖత**

**ఆమె అభ్యర్థిత్వాన్ని సొంత బీజేపీ నేతలే తీవ్రంగా వ్యతిరేకించడంతోనే ఈ నిర్ణయం**

**ఎన్నికల బరి నుంచి తప్పుకున్న సబర్‌కాంత లోక్‌సభ ఎంపీ అభ్యర్థి భిఖాజీ ఠాకూర్**

**వ్యక్తిగత కారణాలతో తప్పుకుంటున్నట్లు వెల్లడి**



గుజరాత్‌లో బీజేపీకి బిగ్ షాక్ తగిలింది. పార్లమెంట్ ఎన్నికల కోసం ప్రకటించిన ఇద్దరు అభ్యర్థులు పోటీకి విముఖత వ్యక్తం చేశారు. గుజరాత్‌లోని వడోదర సెగ్మెంట్ నుంచి సిట్టింగ్ ఎంపీ రంజన్ భట్‌ను బరిలోకి దింపగా.. తాజాగా ఆమె పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని రంజన్ భట్ ఎక్స్ (గతంలో ట్విటర్) ద్వారా వెల్లడించారు. ఆమె అభ్యర్థిత్వాన్ని బీజేపీలోని పలువురు తీవ్రంగా వ్యతిరేకించడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. వడోదర లోక్‌సభ స్థానం నుంచి ఆమెను మళ్లీ నామినేట్ చేయాలనే బీజేపీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ.. నగరంలోని పలు ప్రదేశాలలో బ్యానర్లు కూడా ప్రదర్శించారట. 2014లో జరిగిన ఉప ఎన్నికలో ప్రధాని మోదీ ఆ స్థానం నుంచి తప్పుకోవడంతో భట్ పోటీ చేసి గెలిచారు. అనంతరం ఇదే స్థానం నుంచి 2019లోనూ బరిలోకి దిగి విజయం సాధించారు. అలాగే సబర్‌కాంత లోక్‌సభ నియోజకవర్గ అభ్యర్థి భిఖాజీ ఠాకూర్ కూడా ఎన్నికల్లో పోటీ చేయడం లేదని సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. వ్యక్తిగత కారణాలతో ఎన్నికల నుంచి తప్పుకుంటున్నట్లు వెల్లడించారు. ఠాకూర్‌పై కూడా స్థానిక నేతల అసంతృప్తినే కారణం. అయితే, ఈ పరిణామాలను చక్కదిద్దేందుకు బీజేపీ అధిష్ఠానం రాష్ట్ర నాయకత్వానికి మార్గనిర్దేశకం చేసినట్లు సమాచారం. కాగా, గుజరాత్‌లోని 26 లోక్‌సభ స్థానాలకు మే 7వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి.



## కూతురును అరెస్ట్ చేసినప్పుడు మాట్లాడని కేసీఆర్... కేజ్రీవాల్ అరెస్ట్‌ను ఖండిస్తున్నారు..: కిషన్‌రెడ్డి

తన కూతురు కవితను అరెస్ట్ చేసినప్పుడు కేసీఆర్ మాట్లాడలేదని... కానీ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేసినప్పుడు బ్లాక్ డే అంటున్నారని... దీని వెనుక మర్మం ఏమిటో చెప్పాలని తాను మాజీ ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తున్నానని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ప్రశ్నించారు. దీని వెనుక మతలబు ఏమిటో తెలంగాణ ప్రజలకు కేసీఆర్ చెప్పాలన్నారు. శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... కవిత అరెస్ట్‌కు... తెలంగాణ రాజకీయాలకు, బీజేపీకి, తెలంగాణకు, తెలంగాణ సెంటిమెంట్‌కు ఏమాత్రం సంబంధం లేదని పేర్కొన్నారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వంతో కలిసి చేసిన అవినీతికి సంబంధించి కవితను అరెస్ట్ చేశారన్నారు. ఢిల్లీ మద్యం కేసుల కవిత పాత్ర ఉంది కాబట్టే ఈడీ అరెస్ట్ చేసిందన్నారు. కవితను దృష్టిలో పెట్టుకొని మద్యం కేసు దర్యాప్తు జరగలేదని వివరణ ఇచ్చారు. ఆమ్ ఆద్మీ ప్రభుత్వంలోని అధికారులు ఇచ్చిన ఫిర్యాదుతో ఈ దర్యాప్తు జరిగిందని వెల్లడించారు. కేజ్రీవాల్ అరెస్ట్ చేసిన రోజును చీకటి రోజు అని కేసీఆర్ చెబుతుంటే గురివింద గింజ సామెత గుర్తుకు వస్తుందని ఎద్దేవా చేశారు. మద్యం వ్యాపారం ద్వారా వేల కోట్ల రూపాయలు సంపాదించాలని ప్రయత్నించారన్నారు.

# తెలుగు దేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పార్టీ వర్క్ షాప్ లో పాల్గొన్న గుడివాడ కూటమి పార్టీల అభ్యర్థి వెనిగండ్ల రాము



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. మార్చ్. 23.

## ఎన్నికల్లో వ్యూహాలు, తీసుకోవలసిన జాగ్రత్తలపై దిశా నిర్దేశం చేసిన చంద్రబాబు, పార్టీ అగ్ర నేతలు

వర్క్ షాప్ లో పాల్గొన్న విజయవాడ పార్లమెంట్ కమిటీ అభ్యర్థి కేశినేని చిన్ని, పెనమలూరు,మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థులు బోడె ప్రసాద్,వసంత కృష్ణ ప్రసాద్ లకు శుభాకాంక్షలు తెలిపిన రాము.గుడివాడ నియోజకవర్గంలో పార్టీను ముందుకు తీసుకేళ్తున్న



తీరుపై రామును అభినందించిన, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు ఆచ్చెన్నాయుడు,నారా లోకేష్. వర్క్ షాప్ అనంతరం మీడియాతో మాట్లాడిన రాము.

## వెనీగండ్ల రాము పాయింట్స్

వర్క్ షాప్ లో అధినేత చంద్రబాబు, పార్టీ నాయకులు చెప్పిన విషయాలు తమలో కొత్త ఆలోచనలు రేకెత్తించాయి.రాష్ట్ర ప్రజలకు మంచి జరగాలి, యువత భవిష్యత్తు బావుండాలని చంద్రబాబు నిరంతరం పరితపిస్తున్నారు. చంద్రబాబు స్ఫూర్తితో గుడివాడ ప్రజానీకానికి మరింత మేలు చేసేలా కష్టపడతాను. ఎమ్మెల్యే నిర్లక్ష్యంతో ఏర్పడ్డ గుడివాడ పరిస్థితులపై,ప్రజానీకం విరక్తితో ఉన్నారు. 20 ఏళ్లుగా వెనుకబడిన గుడివాడ అభివృద్ధిని, రాబోవు ఐదేళ్లలో సాధించేందుకు కృషి చేస్తా. గుడివాడ ఎమ్మెల్యే వల్ల ప్రజలకు వరిగింది, శూన్యం. వైసీపీ చేతిలో ఈసారి రాష్ట్రం నాశనం కాకుండా మనందరం కాపాడుకోవాలి.



## మున్సిపల్ అధికారులుకు సమస్యలను విన్నవించుకున్న సామాజికవేత్త డాక్టర్ మాచర్ల రామకృష్ణ



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి.మార్చ్.23. గుడివాడ పట్టణ స్థానిక సత్యనారాయణపురం డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడం వల్ల ఆ మురుగునీరు రోడ్డు మీదకు చేరి రోడ్లు గుంటలు పడి ఆ దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి ఆ డ్రైనేని మరమ్మతులు చేయవలసిందిగా కోరిన సామాజికవేత్త డాక్టర్ మాచర్ల రామకృష్ణఈ సందర్భంగా గుడివాడ పట్టణ సామాజికవేత్త డాక్టర్ మాచర్ల రామకృష్ణ మాట్లాడుతూ వేసవికాలంలోనే డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడం చాలా దారుణం అని మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి డ్రైన్ లను పుడికలు తీపించి మరమ్మత్తులు చేయాలని కోరారు, అదేవిధంగా ఆ మురుగునీరు రోడ్డు మీద రావడం వల్ల అటువైపు ఇటువైపు వెళ్లే వాహనాలు తిరగడం వల్ల రోడ్లు గుంతల మయం అవుతున్నాయని ఆ నీరంతా ప్రజల మీద పడి తీవ్ర దుర్గంధమైన వాసనతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని దయచేసి గుడివాడ పట్టణ మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి ఆ డ్రైన్ ని మరమ్మతులు చేసి బ్లీచింగ్ పౌడర్ జల్లాలని కోరారు



## పార్టీ మారుతున్నట్లు వస్తున్న వార్తలు అవాస్తవం తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపిన వైకాపా నాయకులు

### గొర్రెల ఫెడరేషన్ జిల్లా డైరెక్టర్ కెపి.ఎల్లప్ప, హులికన్వి గ్రామ సర్పంచ్ కె.చిన్న మహాదేవ

జనసముద్రం ప్రతినిధి, పెద్దకడబురు : మండల పరిధిలోని చిన్నతుంబలం గ్రామానికి చెందిన గొర్రెల ఫెడరేషన్ జిల్లా డైరెక్టర్ కెపి.ఎల్లప్ప, హులికన్వి గ్రామ సర్పంచ్ కె.చిన్న మహదేవ పార్టీ మారుతున్నట్లు పలు వార్తలు వాట్సప్ గ్రూపులలో యమ చక్కర్లు కొడుతున్నాయి. కానీ ఈ వార్తలు ఆవాస్తవమని మేమెప్పుడూ ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి వెన్నంటూ ఉండి,మా గ్రామాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి గెలుపు కోసం పనిచేస్తామని తెలియజేశారు. మంత్రాలయం నియోజకవర్గంలో రాంపురం రెడ్డి సోదరులు అన్ని వర్గాల ప్రజలకు రాజకీయంగా మేలు కలిగిస్తూ, నియోజకవర్గ ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ,వారి సమస్యలను పరిష్కరిస్తున్నారు. జరగబోయే ఎన్నికలలో మా ప్రియతమా నాయకులు వై.బాలనాగిరెడ్డి మంచి మెజారిటీ సాధించి నాలుగోసారి ఎమ్మెల్యే అవుతాడని వారు తెలియజేశారు.



## సత్రశాల పుణ్యక్షేత్రం లో జరిగిన భారీ అన్నదాన కార్యక్రమం

జనసముద్రంన్యూస్, మార్చి 23, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, రెంటచింతల. రెంటచింతల మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన సత్రశాల శివపార్వతి దేవుల కళ్యాణం జరిగి 16 రోజులు అయినా సందర్భంగా శనివారం సత్రశాల లోని కాకతీయ కమ్మవారి సత్రంలో భారీగా అన్నదానం జరిగింది. తర్వాత అనారోగ్య కారణాలవల్ల కమ్మవారి సత్రం అధ్యక్షుడిగా ఉన్న సీతారామయ్య వైదొలగటంతో నూతన అధ్యక్షుడుగా పులుకూరి సుందర్ రావు ని నియమిస్తూ కమిటీ మరియు మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు నిర్ణయం తీసుకున్నారు. అలాగే కమ్మవారి సత్రం ఆవరణలో తెలుగుజాతి ముద్దుబిడ్డ, తెలుగుజాతి ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు విగ్రహం ఏర్పాటు చేయాలి అని కమిటీ నిర్ణయించింది. ఈ సందర్భంగా యాగంటి మల్లిఖార్జునరావు మాట్లాడుతూ కమ్మ వారు అందరూ సమైక్యంగా ఐక్యమత్యంతో ముందుకు కొనసాగాలని, అందరూ కాకతీయ కమ్మవారిసత్రం అభివృద్ధికి తోడ్పడాలని, కమ్మవారి వైభవాన్ని చాటి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో కావూరి నాగయ్య,లింగా పున్నారావు,పుల్లయ్య, నరసింహారావు, ధర్మవరం గ్రామ చిరుమామిళ్ల కాంతయ్య, సీతారామయ్య, గోనుగుంట్ల రామ్మూర్తి పాల్గొన్నారు.



## ఎన్నికల అధికారి, జాయింట్ కలెక్టర్ కి వినతిపత్రం అందజేసిన టీడీపీ,జనసేన నాయకులు

జనసముద్రంన్యూస్, మార్చి 23, పల్నాడు జిల్లా,మాచర్ల నియోజకవర్గం, మాచర్ల, దుర్గి.దుర్గి మండలంలో గురువారం జనసేన నాయకులపై జరిగిన వైసిపి గుండాలు చేసిన దాడి గురించి జిల్లా ఎన్నికల అధికారి, జాయింట్ కలెక్టర్ ని కలిసి వివరించి రానున్న రోజుల్లో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాధితుడు పసుపులేటి ప్రసాద్, జిల్లా కార్యదర్శి పులిహరి, సమన్వయకర్త బూస రామాంజనేయులు, మండల అధ్యక్షులు గుండెబోయిన సాంబశివరావు, కేసానుపల్లి కృష్ణబాబు, వీర మహిళ కొప్పుల రమణ, జనసేన నాయకులు రుద్రాల రవి, భీమా అమరయ్య ,కొత్త రామ లక్ష్మయ్య, తెలుగుదేశం నాయకులు నేరేటి వీరాస్వామి యాదవ్, రామ్ శెట్టి సైదారావు, దిగుమర్తి సుబ్బారావు మరియు జన సైనికులు పాల్గొన్నారు.



## మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి గెలుపు ఖాయం

మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ మార్చ్ 23 రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ గెలిపించి సి ఎం. రేవంత్ రెడ్డి కి బహుమానంగా ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. మల్కాజిగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం మల్కాజిగిరి శ్రీలక్ష్మి గార్డెన్ లో జరిగింది.తాను రంగారెడ్డి ఉమ్మడి జిల్లాలో జిల్లాపరిషత్ చైర్మన్ గా ఈ ప్రాంత ప్రజలకు సేవచేశానని తనకు అందరితో పరిచయాలు ఉన్నాయనే దాంతోనే నన్ను ముఖ్యమంత్రి మల్కాజిగిరి పార్లమెంట్ బరిలో నిలిపారని సునీత అన్నారు.నాయకులు,కార్యకర్తలు సమిష్టిగా ఈఎన్నికల్లో బూతుల వారీగా ప్రతిఒక్కరు పని చేసేవిధంగా తాను పర్యవేక్షణ చేస్తానని మైనంపల్లి హన్మంతరావు అన్నారు.ప్రభుత్వం చేపట్టుతున్న పథకాల వల్ల కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి గెలుపు ఖాయం అని హన్మంతరావు అన్నారు.



## పోలీస్ అధికారులకు స్ధానచలనం కల్పించాలని ఎన్నికల అధికారి కి వినతి పత్రం

జనసముద్రంన్యూస్, మార్చి 23, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం,మాచర్ల.

సంవత్సరాల తరబడి ఒకే పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న పోలీస్ అధికారులుకు తక్షణమే స్థానచలనం కల్పించాలని కోరుతూ ఎన్నికల అధికారికి జనసేన పార్టీ మాచర్ల నియోజకవర్గ సమన్వయకర్త బుసా రామాంజనేయులు శనివారం వినతిపత్రం అందజేశారు. దుర్గి మండలం మించలపాడు జనసేన పార్టీ నాయకులు పై జరిగిన దాడిని ఎన్నికల అధికారి దృష్టికి తీసుకుని వెళ్లి, మాచర్ల నియోజకవర్గ పరిస్థితులను తెలియజేసి, కారంపూడి , వెల్దుర్తి సబ్ ఇన్స్పెక్టర్లు ఇరువురు కూడ సంవత్సరాల నుండి ఒకే పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్నారని,అధికార పార్టీ ప్రతినిధుల తోటి అత్యంత సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నారని, జరగబోవు ఎన్నికలలో ప్రలోభాలకు గురి చేసే అవకాశం ఉందని ఎన్నికల అధికారి దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది.తక్షణమే ఇరువురికి స్థానం కల్పించి ఎన్నికలను సజావుగా జరిగే విధంగా చూడాలని కోరడం జరిగిందని బూసా రామాంజనేయులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తెదేపా వర్క్ షాప్ లో పాల్గొన్న సునీల్ కుమార్ మడకశిర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి

జన సముద్రం న్యూస్,23మార్చి,విజయవాడ.విజయవాడలోని %ా% కన్వెన్షన్ హాల్ నందు తెలుగుదేశం పార్టీ... గెలుపే ధ్యేయంగా..... ఎన్నికల వ్యూహం అభ్యర్థుల వర్క్ షాప్ లో జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వర్యులు ,గౌరవనీయులు నారా చంద్రబాబునాయుడు గారు, రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడు గారు, జనసేన , భాజపా నాయకులు, తెలుగుదేశం , జనసేన , భాజపా తరఫున పోటీ చేస్తున్న పార్లమెంట్ అభ్యర్థులు శాసనసభ తరఫున పోటీ చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థులు పాల్గొన్నారు.మడకశిర నియోజకవర్గం తరఫున తెలుగుదేశం జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గౌరవనీయులు డాక్టర్ సునీల్ కుమార్ గారు..ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## జన్నారం మండల బీసీ సంఘం కార్యవర్గము ఎన్నిక

జన్నారం జన సముద్రం న్యూస్:మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో శనివారం రోజున జన్నారం మండల పరిధిలోని వివిధ గ్రామాల బి.సి కుల సంఘం నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జన్నారం మండల బి.సి కులాల ఉద్యమ పోరాట సంఘం మండలకార్యవర్గన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల బిసి సంఘం నాయకుల అందరి అంగీకారం మేరకు మండల అధ్యక్షునిగా కానిగంటి లక్ష్మణ్ వర్మ , ఉపాధ్యక్షులుగా దండవేణి శ్రీధర్ , ప్రధాన కార్యద్శులుగా ఐలవెని రవి, మామిడి విజయ్ , జాయింట్ సెక్రెటరీ గా అల్లం సురేష్, లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య, బీసీ సంఘ నాయకులు కే ఏ నరసింహులు, అడెపు లక్ష్మీనారాయణ, కోడి జుట్టు రాజయ్య, పేరం మహేందర్, అన్నారపు అశోక్, ముత్యం సంతోష్, కడార్ల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ ప్రీతంకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.23,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ నగరీ గారీ ప్రీతమ్ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తేలియజేసిన యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్,ప్రధాన కార్యదర్శి బింగి శ్రీనివాస్,గూడూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జేరిపోతుల బాలయ్య.



## ఎన్డీయే నిర్వహించిన వర్క్ షాప్ సమావేశంలో పాల్గొన్న జూలకంటి

జనసముద్రంన్యూస్ మార్చి 23, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల. విజయవాడలో శనివారం నిర్వహించిన ఎన్డిఏ వర్క్ షాప్ లో మాచర్ల నియోజకవర్గం టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి యంఎల్ఏ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నారా లోకేష్ ని కలిశారు. ఈ సమావేశంలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ చేపట్టాల్సిన కార్యక్రమాలు, అనుసరించాల్సిన వ్యూహాల పై టిడిపి అధినేత చంద్రబాబునాయుడు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ,జనసేన, బీజేపి ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# మీడియా మరియు సోషల్ మీడియాలో వార్తల పట్ల జాగ్రత్త వహించాలి జిల్లా ఎస్పీ




జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ మార్చి 23. రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈ రోజు అనగా 23.03.2024 వ తేది నాడు ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీమతి మేరీ ప్రశాంతి ఐపీఎస్ వారు ఏలూరు పోలీస్ ప్రధాన కార్యాలయంలో గల సమావేశ మందిరంలో అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల కోడ్ ఆఫ్ కండక్ట్ రూల్స్ అమలలోకి వచ్చిన నేపథ్యంలో సోషల్ మీడియా మాధ్యమాలలో పాటించవలసిన నియమ నిబంధనల గురించి సోషల్ మీడియా మాధ్యమాల నిర్వాహకులకు అడ్మిన్ లకు తగిన సూచనలు సలహాలు మరియు ఆదేశాలు ఇచ్చినారులి ఈ ప్రెస్ మీట్ లో జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా లోక్‌సభ మరియు అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్ విడుదలైంది. ఆంధ్రప్రదేశ్ సహా నాలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు సైతం జరగనున్నాయి, అయితే, ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో. సోషల్ మీడియా పోస్టులపై ప్రత్యేక నిఘా ఉంటుందని తెలిపారు సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఏలూరు జిల్లాలో ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉంది అని, ఈ నేపథ్యంలో ఎవరైనా సోషల్ మీడియాలో వివాదాస్పద పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. ట్రోలింగ్, ఆన్‌లైన్ వేధింపులు, తప్పుడు వార్తల ప్రచారాలపై ప్రత్యేక నిఘా ఉందన్నారు. ఎక్కడైనా ఇలాంటివి జరిగితే ఆయా వాట్సప్, ఫేస్ బుక్ గ్రూప్స్ అడ్మిన్ లదే బాధ్యత వహించాల్సి ఉంటుందని వార్నింగ్ ఇచ్చారు. ఆ వివాదస్పద పోస్టింగ్ సంబంధించి ఆడ్మిన్ ఏంచర్యలు తీసుకోకుంటే అతడిపై పోలీసులు చర్యలు తీసుకుంటారు. అడ్మిన్ వివాదస్పద పోస్టు చేస్తే ఐటీ చట్టం. ఐపీసీ సెక్షన్ 153(ఎ) కింద శిక్ష విధిస్తారు. 3 నుంచి 5 ఏళ్ల వరకు జైలుశిక్ష పడే అవకాశముంటుంది. ఆన్ లైన్ వేధింపులు, సోషల్ మీడియా ట్రోలింగ్లు, సోషల్ మీడియా ద్వారా తప్పుడు వార్తల ప్రచారాలకు పాల్పడే వారిపై పలు ఈ క్రింది సెక్షన్ల ప్రకారం కేసులు నమోదు చేయబడును. 67 ఐటి యాక్ట్ : ఆన్ లైన్ వేధింపులు, సోషల్ మీడియా ట్రోలింగ్ లకు పాల్పడితే ఈ సెక్షన్ కింద గరిష్టంగా 5 సంవత్సరాలు జైలు శిక్షతోపాటు జరిమానా కూడా విధించబడును. ఐ.పీ.సీ సెక్షన్ 354: ఉద్దేశపూర్వకంగా ఒక మహిళను లక్ష్యంగా చేసుకొని వేధిస్తే నేరుగా గాని, సోషల్ మీడియా వేదికల ద్వారా గాని అదేపనిగా సంప్రదించడం, వెంట పడడం దూషించడం, అవమానించడం, వేధించడం వంటివి తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుంది. ఈ సెక్షన్ కింద గరిష్టంగా 5 సంవత్సరాలు జైలు శిక్షతోపాటు జరిమానా కూడా విధించబడును. ఎవరైనా సోషల్ మీడియా లో తప్పుడు సమాచారాన్ని, రెండు వర్గాల మధ్య విబేదాలకు దారితీసే, విద్వేషాలు పెంచే సమాచారాన్ని వైరల్ చేసే వాటి వివరాలు వాట్సప్నెంబర్ కు 9030004969 ఫిర్యాదు చెయ్యండి అని అలాగే మీ వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలియచేసినారు. ప్రతీ ఒక్కరూ ఎన్నికల ప్రవర్తన నియమావళి పరిధిలోకి వస్తారని స్పష్టం చేశారు అధికారులు, సిబ్బంది, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల పరిధిలోనే ఉంటారని తెలిపారు.. ఎవరైనా సరే ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల ప్రచారానికి, ర్యాలీ లకు, ప్రదర్శనలకు అనుమతులు తప్పనిసరి అని జిల్లా ఎస్పీ గారు స్పష్టం చేశారు. ఈ సందర్భముగా సోషల్ మీడియా లో జరుగు అనర్ధాలు పై పిర్యాదులు చేయుట కొరకు ప్రత్యేకముగా వాట్స్ ఆఫ్ నెంబర్ 9030004969 ను గోడ పత్రికను విడుదల చేసినారు ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ శ్రీమతి జి స్వరూపా రాణి సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీ వెంకటేశ్వర్లు సైబర్ సెల్ ఎస్ఐ మధు వెంకట రాజ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రానున్న సార్వత్తులు ఎన్నికల్లో ఓటు శాతం పెంచాలి. జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

## ఓటర్ల కు నమూనా ఈవిఎంలపై ప్రత్యక్ష అవగాహన

## కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్




జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ మార్చి 23

బలమైన ప్రజాస్వామ్యంకోసం ఎక్కవ భాగస్వామ్యం ఓటర్లలో చైతన్యం కోసమే స్వీప్. ఏలూరు, మార్చి,23: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఓటింగ్ శాతాన్ని పెంచి ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్భయంగా ఓటుహక్కును వినియోగించుకునేలా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ చెప్పారు. శనివారం ఏలూరు కొత్త బస్టాండ్ లో ఏర్పాటు చేసిన ఓటర్లకు నమూనా ఈవిఎంలపై ప్రత్యక్ష అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలమైన ప్రజాస్వామ్యం కోసం అర్హులైన పౌరులందరు ఓటు హక్కు వినియోగించుకునే దిశగా జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా స్వీప్ (సిస్టమటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్) కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా ఈవిఎంలపై అవగాహన కలిగించేందుకు జనసామర్ధ్యం కలిగిన బస్టాండ్ వంటి ప్రాంతాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అర్హులైన ఓటర్లందరూ తమ ఓటుహక్కు వినియోగించుకునేలా వివిధ రూపాల్లోఅవగాహన పరచడం జరుగుతుందన్నారు. ఓటర్లలో చైతన్యం పెంచేందుకు ఎన్నికల కమీషన్ ఆదేశాలు మేరకు స్వీప్ కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టామని అందులో బాగంగా ఇప్పటి వరకు 1700 పైగా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రభుత్వాల నుంచి వివిధ సేవలు హక్కుగా ఎలా కోరుకుంటామో అదే మాదిరిగా ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కు వినియోగించుకోవడం సామాజిక బాధ్యతగా గుర్తెరగాలన్నారు. ఎన్నికల షెడ్యూలు విడుదలైన నేపద్యంలో ఎన్నికల నిర్వహణ పనుల్లో జిల్లా యంత్రాంగం నిమగ్నమైయుందన్నారు. ఎన్నికల ప్రచారానికి సంబంధించి ఆయా రాజకీయ పార్టీల అభ్యర్ధులు ర్యాలీలు, ఇంటింటి ప్రచారం, లౌడ్ స్పీకర్ల ఏర్పాటు, పోస్టర్లు, కరపత్రాలు, బ్యానర్లు ఏర్పాటుకు కనీసం 48 గంటల ముందు అనుమతి తీసుకోవాలన్నారు. వీటిని పొందేందుకు సువిదా యాప్ ద్వారా ధరఖాస్తు చేసుకుంటే వాటిని అధికారులు పరిశీలించి అనుమతులు జారీచేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అనుసరించి ఇప్పటికే హోర్డింగ్ లు బ్యానర్లు, తదితరాలు తొలగించడం జరిగిందని ఇంకా ఏమైనా ఎక్కడైనా ఉంటే తెలియజేస్తే ఫ్లైయింగ్ స్వాడ్ల ద్వారా వాటిని పరిశీలించి తొలగించడం జరుగుతుందన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిలో భాగంగా 24 ఫ్లైయింగ్ స్వాడ్లను స్వాడ్లతో పాటు ఎస్ఎస్ టి , విఎస్ టి బృందాలను కూడా ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు సంబంధించి ఏమైనా పిర్యాదులు వుంటే సి విజిల్ యాప్ ద్వారా పిర్యాదు చేసే అవకాశం కల్పించబడిందన్నారు. సి విజిల్ ద్వారా అందే పిర్యాదులను 100 నిమిషాల లోపు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా వాట్సాప్ మెసేజ్, ఫొటోలు ద్వారా ఎన్నికలకు సంబంధించిన నిజమైన, ఖచ్చితమైన సమాచారాన్ని ప్రజలు 9491041435 వాట్సాప్ నెంబరుకు కూడా పంపవచ్చున్నారు. జిల్లాలో సజావుగా ప్రశాంతవాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. అదే విధంగా జిల్లాలో స్వీప్ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లి అన్ని వర్గాల ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు చురుకైన పాత్ర వహిస్తున్న డిపివో శ్రీనివాస విశ్వనాధ్ ను కలెక్టర్ అభినందించారు. ఈ సందర్బంగా ఓటర్లను చైతన్య పరిచేందుకు కళారూపం ప్రదర్శించిన కీర్తన కల్చరల్ సొసైటీ కథ దళం కళాకారులు జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి, జిల్లా పంచాయితీ అధికారి టి. శ్రీనివాస విశ్వనాధ్, డిఆర్డిఏ పిడి డా. ఆర్. విజయరాజు, ఏలూరు ఆర్డీవో ఎన్ ఎస్ కె ఖాజా వలి,ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎం. ముక్కంటి, జిల్లా ప్రజా రవాణా అధికారి వరప్రసాద్, ఏలూరు తహశీల్దారు ముఖర్జీ, మున్సిపల్ కమీషనరు ఎస్. వెంకటకృష్ణ, ఆర్ టిసి పిఆర్ఓ నరశింహరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పక్షాలే లక్షంగా మోడీ జేబు సంస్థగా ఈడి కేంద్ర ఏజెన్సీలతోదాడులుఅమానుషం

## సీపీఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 23 సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్ అధ్యక్షత వహించగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తూ నిరసన వ్యక్తం చేశారుసీపీఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ మాట్లాడుతూ భారత దేశంలోలోక్ సభ అసెంబ్లీ ఎన్నికలు తేదీలు దగ్గర పడుతున్న నేపథ్యంలో కేంద్రంలోని బిజెపి నేతృత్వంలో లోని ఎన్డీయే ప్రభుత్వం ఎలాగైనా మళ్ళీ అధికారంలోకి రావడానికి చూస్తున్నది 400కు పైగా సీట్లు గెలవడమే లక్షంగా పెట్టుకున్నదని అన్నారు సిద్ధాంత పార్టీ గా గొప్పలు చెప్పుకునే ఆ పార్టీ అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తుంది అన్నారు ప్రతిపక్ష పార్టీ నేతలను వేటాడేందుకు బీజేపీ ప్రభుత్వంఎన్ పోర్స్మెంట్ డైరెక్టర్ ఈడి ను ఉపయోగిస్తుందని అన్నారు లోక్ సబ ఎన్నికల ముందు బీజేపీ వ్యూహం రాజకీయంగా ప్రతిపక్ష పార్టీలను తమ గుప్పెట్లో పెట్టుకొని యత్నాలు చేస్తున్నదని అన్నారు.లిక్కర్ స్కామ్ లో ఇప్పటికే కేజ్రీవాల్ సహా పలువురు ముఖ్య నేతలను అరెస్టు చేశారు భూ. కుంభకోణం లో జార?ండ్ సీఎం హేమంత్ సొరేన్ మహారాష్ట్ర లో సంకీర్ణ ప్రభుత్వంలోకి అజిత్ వర్గం తమిళనాడు లో డీఎంకే నాయకులపై దాడులు ఇండియా కూటమిని బలహీన పర్చే యత్నంలో భాగంగా ఈ దాడులు చేస్తున్నారని విమర్శించారు లిక్కర్ పాలసీ కేసులో ఏ పాత్రలేని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ను అరెస్టు చేయడం దుర్మార్గం అని అన్నారుమోడీ హఠావోదేశ్ బచావో బీజేపీ విభజన రాజకీయాలు సిగ్గు చేటు భారత దేశంలో లోని రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నది అన్నారు రాజ్యాంగ పారంగా ఎన్నికల్లో ప్రజాలచే ఎన్నికోబడినా ప్రభుత్వలను కులగొట్టి ఎన్నికల్లో లబ్ది పొందాలని చూస్తున్న బీజేపీ ప్రభుత్వన్నీ ప్రజలు ప్రజాస్వామిక వాదులు మేధావులు గమనిస్తున్నారని రాబోయే లోక్ సభ ఎన్నికల్లో మోడీ ప్రభుత్వం ప్రజల చేతిలో కూలిపోవడం ఖాయమని అన్నారు కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.... ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు సుర్ణపు సోమయ్యఅల్లి శ్రీనివాస్ రెడ్డి రావుల రాజు నగన్న తోట శ్రీనివాస్ బూర్గుల లక్ష్మణ్ బానోతు బాబు మోతి లాల్ బానోతు ప్రకాష్ దుంప భద్రజి భూక్య శ్రీను వీరేశ్ రాజేష్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నార

# శేరిలింగంపల్లి నియోజకవర్గ బూత్ అధ్యక్షుల మరియు నాయకుల ఆత్మీయ సమావేశం లో పాల్గొన్న కొండ విశ్వేశ్వర్ రెడ్డి

## రాబోయే ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ గెలవాలంటే బూత్ స్థాయి అధ్యక్షులే క్రియాశీలక పాత్ర వహించాలని పేర్కొన్న చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి



శేరిలింగంపల్లి చందానగర్ డివిజన్ మార్చ్ 23 జనసముద్రం న్యూస్

ప్రతి ఒక్కరూ వారి వారి బూత్ లలో రోజు గంట సమయం కేటాయించి ప్రతి ఇంటికి వెళ్ళి ఓటర్లను కలిసి మోదీ చేసిన అభివృద్ధిని వివరించాలి బీజేపీ శేరిలింగంపల్లి కంటేస్టేడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ అన్నారు.చందానగర్ డివిజన్ పరిధిలోని క్రిస్టల్ గార్డెన్స్ లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ బూత్ స్థాయి నాయకులు, ఆపై స్థాయి నాయకులు మరియు కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో కలిసి పాల్గొన్న శేరిలింగంపల్లి బీజేపీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్.ఈ సందర్భంగా చేవెళ్ల మాజీ పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలలో పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ ప్రణాళికాబద్దంగా పనిచేయాలని అన్ని నియోజకవర్గాల్లో పోటీచేసిన అభ్యర్థులు వారి వారి మండలాల్లో , డివిజన్లలో పూర్తి స్థాయిలో పర్యటిస్తూ ప్రజలతో కలుస్తూ , మరిన్ని చేరికలతో పార్టీనీ బలోపేతం చేయాలన్నారు, ప్రతి ఒక్కరూ వారి బూతుల్లో ప్రజలను కలుస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించాలని కోరారు, బూత్ స్థాయి లో పనిచేసే నాయకులు కార్యకర్తలే నా బలం అని అన్నారు. రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వారి వారి బూత్ లలో కార్యకర్తలు, నాయకులు రోజుకు ఒక గంట సమయం కేటాయించి దేశాభివృద్ధికి , ప్రజలకు కేంద్ర ప్రభుత్వం చేసిన సంస్కరణలు వివరించి చెప్పాలన్నారు. వారి బూత్ స్థాయిలో ఇతర పార్టీల నుండి చేరికలు చేపట్టాలని సూచించారు మరియు గత ఎన్నికల కంటే ఇప్పుడు మనకు సమయం ఉందని ప్రతి సీనియర్ నాయకుడు ఒక్కొక్క బూత్ తీసుకుని మెజారిటీ ఓట్ల కోసం సరైన ప్రణాళికతో కష్టపడి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు,డివిజన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, వివిధ మోర్చ నాయకులు , బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా భగత్ సింగ్ 93వ వర్ధంతి

## నియోజకవర్గంలో భగత్ సింగ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

## ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్

జన సముద్రం న్యూస్ హుజురాబాద్ మార్చి 23:హుజురాబాద్ పట్టణ కేంద్రంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో భగత్ సింగ్ 93వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ మాట్లాడుతూ.. భగత్ సింగ్ దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ ముష్కరులను ఎదిరించి పోరాడి దేశానికి స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడడాని పేర్కొన్నారు. భగత్ సింగ్ జయంతి, వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని భగత్ సింగ్ కి భారతరత్న అవార్డు ఇవ్వాలని ట్యాంక్ బండ్ పై భగత్ సింగ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని కోరారు. నేటి విద్యార్థి లోకం భగత్ సింగ్ ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము యాదవ్, మండల అధ్యక్షకార్యదర్శులు దోమ్మటి వేణుగోపాల్, జూపాక శివమణి, అరుణ్, కుమార్ రాఘవ, దేవేందర్ పాల్గొన్నారు.






# ప్రపంచానికే భారతీయ సంస్కృతి . సాంప్రదాయాలే ఆదర్శం

హుజురాబాద్ రూరల్‌బీమార్చి 23: ప్రాచీన కాలం నుండి నేటి వరకు ప్రపంచ దేశాలకు భారతీయ సంస్కృతి సంప్రదాయాలు ఆదర్శంగా నిలుస్తున్నాయని భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి విద్యార్థి పైన ఉన్నదని వి. ఎస్ .ఆర్ . డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి .వి .ఎన్. హనుమకుమార్ మన సంస్కృతి గురించి కొనియాడారు. శనివారం సింగపూర్ గ్రామంలోని వి .ఎస్ .ఆర్. డిగ్రీ కళాశాలలో వి .బి. జి. ఆర్ పేరిట నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు శనివారంతో ముగిశాయి. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య వక్తగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రాచీన కాలం నుండి ఇప్పటివరకు భారతీయ వస్త్రధారణకు ఎంతో ఆదరణ, ఆకర్షణ ఉందని గుర్తు చేశారు. పాశ్చాత్య సంస్కృతిని విడనాడి భారతీయ సనాతన సాంప్రదాయాన్ని భారతీయ సంస్కృతిని సాంప్రదాయాలను కాపాడి విశ్వవ్యాప్తం చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్క విద్యార్థి పైన ఉన్నదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సందర్భంగా భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించిన సినిమాలను ప్రదర్శించడం జరిగింది. కార్యక్రమంలో అధ్యాపకులు అధ్యాపకులు గాజుల శారద, రజిత, కోమల ,అజయ్, పిడి విజయ్ కుమార్, గణేష్, తిరుపతి ,సదానందం, అశోకు, సతీష్ కుమార్, హరీష్ రావు, భాస్కర్ లతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఫిల్టర్ బెడ్స్, మిషన్ భగీరథ (గ్రీడ్) త్రాగునీరు అందించే వనరులను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 23

శనివారం నాడు, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో మహబూబాబాద్ పట్టణం, జిల్లాలోని మరిపెడ, మిషన్ భగీరథ- గ్రిడ్, పాలేరు, వరంగల్ సెగ్మెంట్ (మహబూబాబాద్ జిల్లా) త్రాగునీరు అందించే ప్రాజెక్టులను, నీటి శుద్ధిప్రక్రియ, పంపు హౌస్, ల్యాబ్, సందర్శించి సంబంధిత ఇంజనీర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని మున్సిపల్ పరిధి, గ్రామాలలో త్రాగునీరు సమస్య లేకుండా పక్కా ప్రణాళికతో పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు,అందులో భాగంగానే ఈరోజు మహబూబాబాద్ పట్టణ, జిల్లా ప్రధాన వాటర్ సోర్స్, ఏటిగడ్డ ఫిల్టర్ బెడ్, (మున్నేరు వాగు), మిషన్ భగీరథ, పాలేరు వరంగల్ సెగ్మెంట్ (గ్రిడ్) ద్వారా జిల్లాలో సుమారు (1701) గ్రామాలకు మిషన్ భగీరథ త్రాగునీరు సరఫరా అవుతుందని, వేసవికాలం దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు జిల్లాలో ఇప్పటికే పలు దఫాల్లో త్రాగునీరుపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించి అధికారులకు తగు ఆదేశాలు, సూచనలు జారీ చేశామని విద్యాసంస్థలు, (హాస్టల్లు), మరిపెడ, డోర్నకల్, మహబూబాబాద్, తొర్రూర్ మున్సిపల్ పరిధిలోని వార్డులకు, జిల్లాలోని (461)గ్రామపంచాయతీ పరిధిలలో త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు,ప్రస్తుతం ఉన్న నీటి వనరులను ఉపయోగించుకుంటూ, గ్రామాల్లో మరమ్మత్తులలో ఉన్న చేతి పంపులు, బోర్లు , మంచినీటి బావులు, తదితర వాటర్ సప్లై వనరులను వాడుకంలోకి తేవడానికి క్షేత్రస్థాయిలో ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు. ఈ తనిఖీల్లో ఆయన వెంట మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్ రవీందర్, డిఈ ఉపేందర్, మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ. సురేందర్, డిఈ స్వామి దాస్, ఎంపీడీవో రేవతి, ఏఈ నిశాంత్, తదితరులు ఉన్నారు.

# అధికారులు సమాయత్తం కావాలి: సీపీ తరుణ్ జోషి ఐపీఎస్

**లోక్ సభ ఎన్నికల నోడల్ అధికారులతో సమీక్షా సమావేశంలో రాచకొండ కమిషనర్**





మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ మార్చ్ 23: ప్రతినిధి త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికలను పురస్కరించుకొని క్షేత్రస్థాయిలో చేపట్టవలసిన భద్రత ఏర్పాట్లను మరియు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి ఐపిఎస్ రాచకొండ నోడల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ.. లోక్ సభ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ఏసిపి నోడల్ అధికారిగా వ్యవహరించాల్సి ఉంటుంది కాబట్టి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు పార్టీల బహిరంగ సమావేశాలు, ర్యాలీలు వంటి అన్ని అనుమతులను జాగ్రత్తగా జారీ చేయాలని, ఎటువంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని రాచకొండ సీపీ అన్నారు. ఎన్నికల ర్యాలీలకు అనుమతించే విషయంలో నిబంధనలు ఖచ్చితంగా పాటించేలా చూడాలన్నారు. ఎన్నికల నిబంధనలకు సంబంధించి చట్టాలు, సెక్షన్ల మీద అధికారులు మరియు సిబ్బంది సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలని సూచించారు. ఎన్నికల విధులకు సంబంధించిన నిర్దిష్టమైన సూచనలను తమ కింది స్థాయి సిబ్బందికి అందించాలని, క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే కిందిస్థాయి సిబ్బందికి కూడా ఎన్నికల నిబంధనల మీద పరిజ్ఞానాన్ని, అవగాహనను కల్పించడానికి సిబ్బందితో శిక్షణా సమావేశాలను ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. రాచకొండ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న డబ్బును పట్టుకోవడానికి అవసరమైన చోట్ల చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. పార్టీల ఊరేగింపు, ప్రచారం వంటి కార్యక్రమాల్లో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసే వారిని, వివిధ వర్గాల మధ్య చిచ్చు పెట్టేలా ఉద్దేశ పూర్వక వ్యాఖ్యలు చేసే వారి మీద కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గత ఎలక్షన్స్ సమయంలో సమస్యలను సృష్టించిన వారిపై పూర్తి నిఘా ఉంచాలని, రౌడీ షీటర్స్ ను, సస్పెక్ట్ షీట్ ఉన్నవారిని, హిస్టరీ షీట్ ఉన్నవారిని బైండోవర్ చేయాలని తెలిపారు. ఎన్నికల సమయంలో లా అండ్ ఆర్డర్ సమస్య, గొడవలు సృష్టంచే అవకాశం ఉన్న సోషల్ మీడియా సందేశాలు, వీడియోలు వైరల్ చేసే విషయాలు, చిన్న విషయాలైనా ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని, సిబ్బంది ఎల్లప్పుడూ అలర్ట్ గా ఉండేలా చూడాలని, సమస్యాత్మక గ్రామాలను విధిగా పర్యటిస్తూ అట్టి గ్రామాలపై దృష్టిసారించాలని తెలిపారు. విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. తమ పరిధిలో ఉన్న పెండింగ్ ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసులు మరియు పొక్సో కేసులను త్వరగా విచారించి దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మల్కాజిగిరి డీసీపీ పద్మజ ఐపిఎస్, ఎస్బి డీసీపీ కరుణాకర్, ఎలక్షన్ సెల్ అడిషనల్ డీసీపీ శ్రీనివాస్, వివిధ జోన్ల నోడల్ ఏసిపిలు, ఐటి సెల్ ఏసిపి నరేందర్ గౌడ్, ఏసిపి ఎస్బి శ్రీధర్ రెడ్డి, మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



## మహిళల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం
## మహిళలు అన్ని రంగాలలో రణించాలి జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్ పీజేఆర్ ఫంక్షన్ హాల్ లో నాయకులు విద్య కల్పన ఏకాంత్ గౌడ్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్శేరిలింగంపల్లి మార్చ్ 23 జనసముద్రం న్యూస్ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూప్రజలు ప్రభుత్వానికి రుణపడి ఉంటారని అన్ని వర్గాల అభివృది కోసం కాంగ్రెస్ ప్రభుత్వం భరోసా ఇవ్వడం హర్షించదగ్గ విషయం అని,మహిళ సాధికారిత కోసం మహిళ పొదుపు సంఘాలకు నిధులు విడుదల చేయడం ప్రభుత్వ పనితీరుకి నిదర్శనం అని కొనియాడారు.మహిళ సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా పని చేస్తుందనిరానున్న పార్లమెంట్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు,కూన సత్యం,భాషిపాక నాగమణి యాదగిరి,ఉప్పల విద్య కల్పనా ఏకాంత గౌడ్,ముకయ్య,వెంకటస్వామి సాగర్,ఆల్వాల భాస్కర్, లక్ష్మి, మారుమాముల మల్లేష్,మంజు యాదగిరి,దుర్గ రావు,నాగుల మల్లేష్,పరుశురాం,పద్మ, భూషయ్య, ఆల్వాల రమేష్ ,డీజే రాజు,సంధ్య రాణి,దయాకర్ రెడ్డి, శృతి, మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఎంపీ అభ్యర్థి గెడెం నగేష్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని



జన్నారం జన సముద్రం న్యూస్:ఆదిలాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిగా గేడేం నగేష్ గెలుపే లక్షంగా జన్నారం మండల అధ్యక్షులు గోలి చందు. నాయకత్వంలో మండలస్థాయి సమావేశం పట్టణం లోని ఓ ప్రైవేట్. ఫంక్షన్ హాల్ లో జరిగింది ఈ సమావేశంలో శక్తి కేంద్రం ఇంఛార్జి , గ్రామ బూత్ అధ్యక్షులు నాయకులు , పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గోలి, చందు మాట్లాడుతూ ఈ సారి జరిగే పార్లమెంట్ ఎన్నికలలో ఆదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గెడం నగేష్ ను బారి మెజారిటీతో గెలవబోతున్నారని అన్నారు అదేవిదంగా మండలంలో శక్తి కేంద్రం ఇంఛార్జీలు బూత్ అధ్యక్షులు సమన్వాయం తో కష్టపడి పని చేయాలని ఈ సారి అత్యధిక మెజారిటీ గెలవబోతున్నాం అని అన్నారు ఈ కార్యక్రమంలో అదిలాబాద్ పార్లమెంటు నాయకులు సురేష్.జి ఖానాపూర్ అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్ . మండల అధ్యక్షులు గోలి చందు ప్రధాన కార్యదర్శి గాజుల దేవేందర్ . ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు. బద్రి నాయక్ ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు బోడ తిరుపతి. కిసాన్ మోర్చా మండలాధ్యక్షుడు బెడద గోపాల్. ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు. దుర్గం మురళి.జిల్లా నాయకులు కొంతం శంకరయ్య. మధుసూదన్ రావు.మండల ఉపాధ్యక్షులు . శక్తి కేంద్రం ఇన్చార్జిలు. గొల్లపెల్లి ప్రేమ్ సాగర్ గుట్టుకు కొమరయ్య. బుర్ర గడ్డ జగన్. బి జే వై ఎమ్. మండల అధ్యక్షులు. ముడుగు. ప్రవీణ్. బూత్ అధ్యక్షులు కూకటికారు శంకర్,నదేం సత్యయ్య , మనుక శంకర్, దేవా శేఖర్. వేయికళ్ళ రవి. చిట్టి బాబు సాయి నిఖిల్. గంగాధర్ గౌడ్.జగన్ చారి. గంగాధర్ శంకర్. సంతోష్ పవన్ నరేష్ గంగ మల్లు యాదవ్. ప్రహలాల్. ప్రేమ్ సింగ్.. సదా సింగ్ మనీష్.జొన్నల. రమేష్. రమేష్. తదితరులు పాల్గొన్నారు .



## భువనగిరి,నల్లగొండ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులను ప్రకటించిన కేసీఆర్

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.23,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా క్యామ మల్లేష్,నల్లగొండ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా కంచర్ల కృష్ణారెడ్డిలను బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రకటించడం జరిగింది.



## కామేపల్లి పిఎసిఎస్ నూతన వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబుని అభినందించిన డి సి సి బి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్

కామేపల్లి జనసముద్రం మార్చి 23కామేపల్లి పిఎసిఎస్ నూతన వైస్ చైర్మన్ గా ఎన్నుకోబడిన కామేపల్లి మండలం పింజరమడుగు గ్రామానికి చెందిన గుజ్జర్లపూడి రాంబాబును ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ వారి స్వగృహంలో శాలువాతో సత్కరించి అభినందించారు. ఇటీవల కామేపల్లి పిఎస్ఎస్ చైర్మన్ తీర్థాల చిదంబరావు మరియు వైస్ చైర్మన్ కాట్రాల రోశయ్య పై 11 మంది డైరెక్టర్లు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడం వలన వారిరువురిని తొలగించడం జరిగింది. ఈ నేపథ్యంలో తిరిగి వైస్ చైర్మన్ గా మరియు తాత్కాలిక చైర్మన్ గా గుజ్జర్లపూడి రాంబాబుని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది . ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ రైతులకు నిష్పక్షపాతంగా, రాజకీయ పక్షపాతం లేకుండా పారదర్శకతతో సేవలు చేయాలని, సూచించారు. దీనికి డిసిసిబి డైరెక్టర్ గా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో కొమ్మినేపల్లి మత్స్య సహకార సంఘ అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, మాజీ సర్పంచ్ భానోత్ నరసింహనాయక్ పాల్గొన్నారు




# ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి

## దేవర కొండ డివిజన్ కేంద్రంలో ఎస్ ఎఫ్ ఐ అధ్వర్యంలో

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చి 23దేవరకొండ డివిజన్ కేంద్రంలొ %ూఖీ×% ఆధ్వర్యంలో భగత్ సింగ్ గారి వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ పూలమాల లేసి నివాళు లర్పించి భగత్ సింగ్,రాజ్ గురు,సుఖదేవ్ లను ఆదర్శంగా తీసుకుని యువత ముందుకు నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్జున్,తరుణ్,దేవేందర్,అవినాష్, గణేష్, మహేష్, రామాంజనేయులు, అజయ్, సిద్దు,మురళీ తదితరులు పాల్గొన్నారు.



# నారయణగూడెం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పల్లె రామిరెడ్డి మృతి



మునగాల జనసముద్రం న్యూస్ మార్చి 23మండల పరిధిలోని నారయణగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పల్లె రామిరెడ్డి వయసు 75 ట్రాక్టర్ ప్రమాదం లో మృతి చెందారు.పూర్తి వివరాలు..గ్రామాలలో సిసి రోడ్లు నిర్మాణ పనులు చేస్తుండగా పరిశీలించడానికి వచ్చిన రామ్ రెడ్డి తన సొంత ట్రాక్టర్ పై ఇంటికెళుతుండగా బిపి డౌన్ కావడంతో ట్రాక్టర్ పై నుండి కింద మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రామ్ రెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు గ్రామ అభివృద్ధిలో శక్తివంచన లేకుండా కృషి చేసిన గొప్ప వ్యక్తి అయన అని అన్నారు. మునగాల మండలం కేంద్రంలో నారాయణ గూడెం వయో నడిగూడెం వరకు రోడ్డు మంజూరు చేయడంలో కృషి చేసిన మహనీయుడు అని కొనియాడారు. రామిరెడ్డి మృతి పట్ల రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు కెప్టెన్ యన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే యన్ పద్మావతి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చంద్రరావు, చింతకుంట్ల లక్ష్మి నారాయణ రెడ్డి, ఎంపిపి యలక బిందు నరేందర్ రెడ్డి, జడ్పీటిసి సభ్యురాలు నల్లపాటి ప్రమీల శ్రీనివాస్, వైస్ ఎంపిపి కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య, మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి, కాసర్ల కోటేశ్వరరావు, జానకి రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు నరేష్ రెడ్డి, సంజీవరావు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు.



## ప్రజా ఆరోగ్యానికి భరోసా. సీఎం సహాయనిది వైస్ ఎంపిపి కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య

మునగాల జనసముద్రం న్యూస్ మార్చి 23 సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 25 వేల రూపాయల చెక్కును వైస్ ఎంపిపి కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య బాధితులకు అందజేశారు. మునగాల మండల కేంద్రానికి చెందిన రాయల శేషయ్య అనారోగ్య కారణాలవల్ల ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందిన్నారు. ఇట్టి సమాచారాన్ని కోదాడ ఎమ్మెల్యే యన్ పద్మావతి రెడ్డి తెలియజేయగా వెంటనే సీఎం సహాయ నిధి నుండి 25 వెయ్యిలు రూపాయలు మంజూరు చేయడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిరుపేద ప్రజలకు వరంలా మారాయని పనిచేసే ప్రభుత్వానికి అండగా ఉండాలని వైస్ ఎంపిపి కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కాసర్ల కోటేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేనెపల్లి వీరబాబు పాల్గొన్నారు.

## ఉచిత విద్య, వైద్యం ఉపాధి అవకాశాలకై భగత్ సింగ్ స్ఫూర్తితో నేటి యువత ఉద్యమించాలి

### వి అర్ పి పార్టీ నల్లగొండ జిల్లా ఇన్చార్జి నూనె సురేష్ పిలుపు

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చి:23విఆర్పీ పార్టీ ఆధ్వర్యంలో విప్లవ వీర కిశోరం,భారత స్వాతంత్ర్య సమర యోధుడు షాహిద్ భగత్ సింగ్ 93వ వర్ధంతి దేవరకొండ పట్టణంలో విద్యార్థుల రాజకీయ పార్టీ %ళి%విఆర్పీ%ది% డివిజన్ అధ్యక్షుడు ఎస్కే ఇమ్రాన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమర యోధులు భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవ్ ల 93 వ వర్ధంతిని నిర్వహించడం జరిగింది.భగత్ సింగ్ , రాజ్ గురు సుఖ్ దేవ్ చిత్రపటాలకు ఘనంగా నివాళులు అర్పించి పూల మాల వేయడం జరిగింది..ఈ సందర్భంగా విద్యార్థుల రాజకీయ పార్టీ %ళి%విఆర్పి%ది% నల్లగొండ జిల్లా ఇన్చార్జి ,అడ్వకేట్ నూనె సురేష్ మాట్లాడుతూ. దేశ స్వాతంత్ర్యం కోసం 23 సంవత్సరాల యుక్తవయసులో ఉరికంబాన్ని ముద్దాడిన సమరయోధులు భగత్ సింగ్ అని కోనియాడారు. ఇంక్విలాబ్ జిందాబాద్ విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని కామ్రేడ్ భగత్ సింగ్ ఇవ్వటం జరిగిందన్నారు.భగత్ సింగ్ ను నేటి యువత స్పూర్తిగా తీసుకోవాలని భగత్ సింగ్ జీవిత చరిత్రను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాఠ్యపుస్తకాలలో చేర్చి ఆయన జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించాలని, భగత్ సింగ్ కు భారతరత్న ప్రకటించాలని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత విద్య వైద్యం ఉపాధి అవకాశాలు కల్పించడంలో విఫలం అయ్యారు అని వారు అన్నారు. ఉచిత విద్య వైద్యం ఉపాధి కల్పన కోసం, రైతాంగ ,ప్రజలు సమస్యలు పరిష్కారం కోసం షాహిద్ భగత్ సింగ్ స్పూర్తితో నేటి యువత ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల రాజకీయ పార్టీ దేవరకొండ డివిజన్ అధ్యక్షులు ఎస్కే ఇమ్రాన్,హరి, కళ్యాణ్ , వెంకటేష్,సాయి తదితరులు పాల్గొన్నారు



## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జర్నలిస్టుల డిమాండ్స్ డే వేడుకలు

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చి:23 దేవరకొండ పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జర్నలిస్టుల డిమాండ్స్ డే వేడుకలు జరుపుకున్నారు. జర్నలిస్టులందరికీ శాలువలతో సత్కరించి జర్నలిస్టుల డిమాండ్స్ దేశుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ... జర్నలిస్టుల వృత్తి అనేది సమాజంలో సామాజిక స్పృహ నిగుడమైనటువంటి సమాచారం వెలికి తీసి సమాజంలో ఉన్నటువంటి మంచి బయటికి తీసి తెలియజేసే సామాజిక ఉద్యమకారులు వీరు ఉద్యమాలు చేయకుండానే డిమాండ్ అన్నిటిని ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్,రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కోశాధికారి పంగునూరు లింగయ్య,బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి చోల్లేటి భాస్కరాచారి, చందంపేట మాజీ జెడ్పిటిసి బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షుడు నాగయ్య ముదిరాజ్, స్వర్ణకారుల రాష్ట్ర కార్యదర్శి కూరెళ్ళ కృష్ణ చారి, బీసీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి. అబ్దుల్ కలాం , కౌన్సిలర్ నేతాల శ్రీనివాస్ యాదవ్, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# దానం నాగేందర్ ఎమ్మెల్యే పదవి రద్దు ,చేయాలి

**పొన్నంకు ఆవేశం స్టార్ గా నామకరణం**

**17 పార్లమెంట్ స్థానాలు మొదటి స్థానం కరీంనగర్ నుండి గెలవబోతున్నాం**

**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



జన సముద్రం న్యూస్ హుజురాబాద్ మార్చ్ 23: బిఆర్ఎస్ టికెట్ మీద ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలుపొందిన దానం నాగేందర్ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో చేరారని ఆయనను ఇటీవల ప్రకటించిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థుల జాబితాలో ఆయన పేరు ఉందని వెంటనే ఆయనను సస్పెండ్ చేయడంతో పాటు ఎమ్మెల్యే పదవిని రద్దు చేయాలని హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం కరీంనగర్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగ హక్కులను కాపాడాల్సిన అవసరం తెలంగాణ స్పీకర్ కు ఉందని వెంటనే దానం నాగేందర్ పై వేటు వేయాలన్నారు. దానం నాగేందర్ విషయంపై ఇటీవల స్పీకర్ ను కూడా కలిశామని ఆయన అన్నారు. ఇటీవలే కరీంనగర్ జిల్లాకు చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఆడియో లీక్ అయిందని దానిలో హుజురాబాద్ నియోజకవర్గం తరఫున ప్రజలు తనను ఎన్నుకున్నప్పటికీ కల్యాణ లక్ష్మి చెక్కులు పంచకుండా చేయడానికి హుజురాబాద్ ఆర్డిఓ ఎమ్మార్వోలకు ఫోన్ చేసి బెదిరించడం సిగ్గుచేటు అన్నారు. మంత్రి వ్యవహార శైలి బాగాలేదని, ఇది మంచి పద్ధతి కాదని ఆయన అన్నారు. హాలో ఆర్డిఓ మీద సీఎస్కు ఫిర్యాదు చేశానని మంత్రి చెబుతున్నారని, అసలు ఆర్డిఓను బదిలీ చేయడం కంటే మంత్రినే ఎందుకు బర్తరఫ్ చేయకూడదని ఆయన ప్రశ్నించారు. కరీంనగర్ గడ్డమీద నుంచి మంత్రి పొన్నంకు సవాల్ విసురుతున్నానని అసలు ఆర్డిఓకు నాకు ఎలాంటి ఫోన్ కాల్ సంభాషణ జరగలేదని, ప్రభుత్వం మీదే కదా తనకు ఆడియో కు ఫోన్ కాల్ సంభాషణ జరిగిందో లేదో తేల్చాలన్నారు. ఆడియో లీక్ చేసింది ఆర్ డి ఓ కాదని మంత్రి ఆఫీస్ నుంచే ఆడియో లీక్ అయిందని అన్నారు. మంత్రి ఆఫీస్ నుంచి లీకైన సంభాషణకు అమాయకులైన ఆర్డిఓ ఎమ్మార్వోల పైన కక్ష సాధింపు చర్యలు ఎందుకని ఆయన అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రతి విషయంలో ఆవేశానికి లోను అవుతున్నారని ప్రజలతో మాట్లాడే తీరు కూడా బాగాలేదని అందుకే ఇకనుంచి ఆయనకు ఆవేశం స్టార్ అని బిరుదు కేటాయిస్తున్నారని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గతంలో ఇలాంటివి చేస్తేనే తను ఉన్న ఏరియాలో కూడా 20 ఓట్లకు మించలేదని అన్నారు. ప్రజలు ఒక గొప్ప అవకాశం ఇచ్చారని దానిని మంత్రి సద్వినియోగం చేసుకోవాలి తప్ప బూతు పురాణంతో ప్రజలు విసిగించుకునే పనులు మానుకోవాలన్నారు. మంత్రి మాటలు విని అధికారులు పనిచేస్తే కుక్కతోక పట్టుకొని గోదారి వీధినట్టే అవుతుందని అన్నారు. అధికారులు ప్రోటో కాల్ ఉల్లంఘన చేయవద్దని అన్నారు. అధికారులు వారి పనివారు చేసుకుంటే టిఆర్ఎస్ పార్టీ తరఫున వారికి పూర్తి సహకారం ఉంటుందని ఆయన అన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పటికీ అధికారులచే కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేపించారని అయినప్పటికీ ప్రజలకు లబ్ధి చేకూరుతుంది కనుక ఏమి అనలేదని అన్నారు. కల్యాణ లక్ష్మి చెక్కులతోపాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా తులం బంగారం కూడా ఇచ్చి ఉంటే బాగుండేదని ఆయన అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ పోలీసులకు ఇవ్వాల్సిన పిఆర్సి తోపాటు అలవెన్సు ఇప్పించేలా కృషి చేయాలి తప్పా మంత్రి పదవి ఉంది కదా అని ఎగిరెగిరి పడితే ఒరిగేదేమీ లేదని అన్నారు. తెలంగాణలోని 17 ఎంపీ స్థానాల్లో కరీంనగర్ పార్లమెంటు లో బిఆర్ఎస్ జండా మొదటగా ఎగరబోతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. లక్ష మెజారిటీతో కూడా గెలవబోతున్నామన్నారు. తెలంగాణ వ్యాప్తంగా రైతులంతా కేసీఆర్ను ఎందుకు ఓడించామని బాధపడుతున్నారని అన్నారు. కెసిఆర్ పాలల్లో పది సంవత్సరాలు తెలంగాణలో ఒక ఎకరమైన ఎండిపోయిందా అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ వ్యాప్తంగా రైతులతోపాటు యువకులంతా బిఆర్ఎస్ పార్టీ వైపే చూస్తున్నారని, రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో తప్పక కాంగ్రెస్ కు గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. బిఆర్ఎస్ హయాంలో ఇచ్చిన ఉద్యోగాలకు కాంగ్రెస్ ప్రభుత్వం నియామక పత్రాలు ఇచ్చి తాము ఉద్యోగాలు ఇచ్చామని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని లేనిపక్షంలో రానున్న రోజుల్లో భారీ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షుడు గెలు శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ కరీంనగర్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ తో పాటు నాయకులు పాల్గొన్నారు.

# గంగారం పెద్ద చెరువు ను పరిశీలించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

**చందానగర్ డివిజన్ పరిధిలోని గంగారాం పెద్ద చెరువు ను ఇరిగేషన్, రెవెన్యూ,టౌన్ ప్లానింగ్ అధికారులు మరియు కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి తో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ**



శేరిలింగంపల్లి చందానగర్ డివిజన్ మార్చ్ 23 జనసముద్రం న్యూస్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ గంగారాం చెరువు లో 3 ఎకరాల వరకు అక్రమార్కులు మట్టి తో పూడ్చి యథేచ్ఛగా కబ్జాకు పాల్పడుతున్నారు అని చెరువు ను రక్షించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తనట్టు ఉదాసీనత వ్యవరిస్తున్నారు అని ఇప్పటికే చెరువు ఎఫ్ టి ఎల్ ,బఫర్ జోన్ లలో 65 వరకు అక్రమ నిర్మాణాలు గుర్తించడం జరిగినది అని, మరో 10 అక్రమ భవనాల నిర్మణానికి దొడ్డి దారిన జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు అనుమతులు ఇవ్వడం జరిగినది అనిప్రస్తుతం ఒకటి నిర్మాణం దశలో ఉంది అని ఇన్ని అక్రమ కట్టడాలు జరుగుతున్న అధికారులు చోద్యం చూస్తున్నారు అని ఎమ్మెల్యే గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎఫ్ టి ఎల్,బఫర్ జోన్ లలో భవన నిర్మాణాలకు దొడ్డి దారిలో అనుమతులు ఇచ్చిన అధికారులపై చట్టపరమైన చర్యలను తీసుకుంటామని, ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదు అని , కఠిన చర్యలు తీసుకుంటామని, చెరువు ను రక్షించాల్సిన వారే బక్షిస్తే ఎలా అని ఎమ్మెల్యే గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. చెరువు చుట్టూ ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ మార్కింగ్ సరి హద్దులు నిర్ణయించి చెరువును రక్షించాలని అధికారులకు తెలియచేసారు. చెరువులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉంది అని అదేవిధంగా గంగారాం చెరువు ను త్వరలోనే సుందరికరణ పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు వేగవంతం చేయాలని, జాప్యం తగదని, త్వరితగతిన పూర్తి చేయాలని, చెరువు మధ్యలో హై ల్యాండ్ నిర్మాణం వలన చెరువు అందాలు తిలకించడానికి , ముఖ్యంగా పక్షులు సేద తిరడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది అని, బోటింగ్ ద్వారా హై ల్యాండ్ కి చేరుకోవచ్చు అని, హై ల్యాండ్ ను సుందరవనం గా ,శోభితవర్ణం గా తీర్చిదిద్దుతామని, అదేవిదంగా చెరువు ల చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి చెరువు లను సంరక్షిస్తామని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు .చెరువు ల వాకింగ్ ట్రాక్ నిర్మాణం గూర్చి అధికారులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది .త్వరిత గతిన వాకింగ్ ట్రాక్ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే గాంధీ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి ,బీఆర్ఎస్ పార్టీ నాయకులు నరేందర్ బల్లా, వరలక్ష్మి , అవినాష్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏ బీ వి పీ అధ్వర్యంలో ఘనంగాభగత్ సింగ్ వర్ధంతి



జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చి:23 అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కొండమల్లేపల్లి శాఖ ఆధ్వర్యంలో శనివారం రోజున కొండమల్లేపల్లి లో ఘనంగా భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్, గారి వర్ధంతి సందర్భంగా కొండమల్లేపల్లి చౌరస్త వద్ద విద్యార్థులతో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఏబీవీపీ నాయకులు భగత్ సింగ్, సుఖ్ దేవ్ , రాజ్ గురు చిత్రపటానికి పూలమాలవేసి వారు మాట్లాడుతూ భగత్ సింగ్ పేరు వింటే చాలు ప్రతి భారతీయుడి గుండె గర్వంతో ఉప్పొంగుతుంది.. రోమాలు నిక్కబొడుచుకుంటాయి. చిన్నతనం నుంచి స్వాతంత్ర కాంక్షతో రగిలిపోయి బ్రిటిషర్లపై తిరుగుబాటు చేసి భరతమాత కోసం 23 ఏళ్ల వయసులోనే ఉరి కొయ్యను ముద్దాడిన వీరుడతడు. 1931, మార్చి 23న రాత్రి 7.30 గంటలకి నాటి బ్రిటిష్ పాలకులు భగత్ సింగ్‌తో పాటు విప్లవ యోధులు సుఖ్ దేవ్, రాజ్ గురులను హుస్సైన్‌వాలా జైల్లో ఉరి తీశారు ఈ ముగ్గుర్ని ఉరి కొయ్యల ముందు వరుసగా నిలబెట్టగా.. వీరు ఏ మాత్రం అధైర్యపడకపోగా చిరునవ్వుతో మృత్యువును ఆహ్వానించారు భరతమాతను దాస్యశృంఖలాల నుంచి విడిపించడం కోసం భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు ప్రాణత్యాగం చేసిన రోజును షహీద్ దివాస్‌గా జరుపుకొంటూ.. ఈ వీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటున్నాము.దేశ స్వాతంత్ర్యోద్యమంపై చెరగని ముద్ర వేసిన విప్లవకారుడిగా పేరొందిన భగత్ సింగ్ పంజాబ్‌లోని ఖత్కర్ కలాన్ అనే గ్రామంలో 1907, సెప్టెంబరు 28న జన్మించారు. ప్రస్తుతం ఈ ప్రాంతం పాకిస్తాన్‌లో ఉంది. అతడి తల్లిదండ్రులు కిషన్ సింగ్, విద్యావతి. భగత్ సింగ్ తాత అర్జున్ సింగ్. స్వామి దయానంద సరస్వతి అనుచరుడు ఆయన హిందూ సంస్కరణ ఉద్యమంలోనూ పాల్గొన్నాడు అంటూ ఆ అమరవీరుల ప్రాణ త్యాగాలతో ఏర్పడ్డ మన భారతదేశం మనం ఈరోజు స్వేచ్ఛగా చదువుకోగలుగుతున్నాము మనం కూడా మన భారతదేశంలో ముందుకు తీసుకెళ్లడానికి ప్రతి ఒక్క విద్యార్థి ప్రయత్నం చేయాలి అంటూ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో లింగాల రాకేష్, యలమల గోపీచంద్ , అంకురి శ్రీకాంత్, ఎమ్.రాజేష్ , ఏ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భగత్ సింగ్ 93వ వర్ధంతి వేడుకలు



జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చి:23 స్థానిక దేవరకొండ పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భగత్ సింగ్ 93వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిపారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించి శ్రద్ధాంజలి ఘటించారు.పంజాబ్ రాష్ట్రంలో జన్మించి బ్రిటిష్ అధికారులపై తిరుగుబాటు మన దేశానికి స్వతంత్ర పోరాటంలో ప్రాణాలను లెక్కచేయకుండా స్వాతంత్ర ఉద్యమకారుడుగా నా జీవితానికి దేశం కోసం అంకితం చేస్తానని నాకు మరో కోరిక లేదని చాటి చెప్పారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్,రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కోశాధికారి పంగునూరు లింగయ్య,బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి చోల్లేటి భాస్కరాచారి, చందంపేట మాజీ జెడ్పిటిసి బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, డిండి మాజీ జడ్పిటిసి నల్ల పెద్దయ్య, స్వర్ణకారుల రాష్ట్ర కార్యదర్శి కూరెళ్ళ కృష్ణమ్మ చారి,ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షుడు నాగయ్య ముదిరాజ్, ఆర్యవైశ్య సంఘం వాణిజ్య సెల్ జిల్లా నాయకులు ఆలంపల్లి శ్రీనివాసులు,వడ్డెర సంఘం పట్టణ అధ్యక్షులు వరికుప్పల శ్రీను (ఎక్స్ ఆర్మీ), మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేవరకొండ ఎస్.కె బురానుద్దీన్, నల్ల వెంకటయ్య,నల్ల మనోహర్, వనం బుచ్చయ్య , గిరి పాల్గొన్నారు.



# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 93వ వర్ధంతి

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.23,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ వలిగొండ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో భగత్ సింగ్ 93వ వర్ధంతి కార్యక్రమాన్ని ఎస్ఎఫ్ఐ వరిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ స్వతంత్రం కోసం 23 ఏళ్లకే అతి చిన్న వయసులో తన ప్రాణాలు తృణప్రాయంగా అర్పించిన గొప్ప స్వతంత్ర ఉద్యమకారులన్నారు.భగత్ సింగ్ చరిత్ర పాఠ్యపుస్తకాల్లో చేర్చాలన్నారు.ఈ కార్యక్రమంలో వేముల జ్యోతిబాస్,బుగ్గ ఉదయ్ పాల్గొన్నారు.



# గాంధీ భవన్లోఘనంగా సన్మానంలి కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొచ్చు అశోక్

మునగాల జనసముద్రం న్యూస్ మార్చి 23తెలంగాణ రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికైన కిషన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు అన్వేష్ రెడ్డి ని గాంధీ భవన్ లో ఘనంగా సన్మానించి నా కిసాన్ కాంగ్రెస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొచ్చు అశోక్ ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దొండపాటి ఆదిరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధు సూదన్ రెడ్డి పాల్గొన్నారుజి



# గ్రామాలలో సమస్యలపై అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు డిపిఓ వెంకటేశ్వరరావు

జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట:మార్చి:గ్రామాల్లో సమస్యలపై పంచాయితీ సెక్రటరీలు అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, సాంకేతిక సహాయకులకు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిపిఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ......ఆయా గ్రామ పంచాయతీ లలో ముఖ్యంగా త్రాగునీరు ,పైపు లైన్ లీకేజి లు లేకుండా చూడాలన్నారు.అలాగే శానిటేషన్,సెగ్రీయేషన్ పట్ల నిరంతరం శ్రద్ధ కల్పిస్తూ పరిసర ప్రాంతాల్లో డ్రై వేస్ట్ ప్రతి రోజూ జరిగేలా, పిచ్చి మొక్కలు రోడ్లకు ఇరువైపులా లేకుండా చూడాలని ,డ్రైన్ లను శుభ్రపరిచేలా సంబంధిత సఫాయి కూలిలచే చర్యలు తీసుకోవాలని అలాగే వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రోజూ వారీగా డ్రై డే పాటించేలా,హరిత హరం లో భాగముగా మొక్కలకు నీరు పట్టేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఇంటి పన్ను వసూళ్లు ఈ మూడు రోజుల్లో పూర్తి స్థాయిలో చేసుకోవాలని వసూళ్లు సాధించిన వివరాల యొక్క చాలాను లను ఆన్లైన్ కు సరిపోయేలా కట్టాలని సూచనలను జారీ చేశారు . సమయం లేదు నిర్ణీత గడువులో ఇంటి పన్ను వసూళ్లు సాధించే విధముగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సిబ్బందికి సెలవులు లేకుండా యుద్ధ ప్రాతిపదికగా ఇంటి పన్ను రాయితీలు వసూళ్లు చేసుకోగలరు.లేని యెడల శాఖా పరమైన చర్యలకు బాధ్యులు కాగలరని పంచాయతీ కార్యదర్శులను హెచ్చరించారు . ఈ సమావేశములో ఎంపీవో , ఏపివో, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సాంకేతిక సహాయకులు పాల్గొన్నారు.



# పంట పొలాలను పరిశీలించిన బిజెపి నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.23,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్, భువనగిరి మండలం హన్మాపురం గ్రామంలో ఎండిపోయిన పంట పొలాలను భువనగిరి మండల శాఖ ఆధ్వర్యంలో పరిశీలించారు.ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి,బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ హాజరయ్యారు.జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులను పూర్తిస్థాయిలో ఆదుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన ఉదృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు,రైతులు పాల్గొనడం జరిగింది.



# సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కార్యక్రమం నాంపల్లి ఎస్ఐ లచ్చిరెడ్డీ

జన సముద్రం న్యూస్ నాంపల్లి మార్చి 23నల్లగొండ జిల్లాలో పోలీస్ శాఖ సమర్ధవంతంగా పనిచేయడం వల్లే 2023 లో నేరాలు గణనీయంగా తగ్గాయని, పోలీసులు సమష్టిగా పనిచేయడం వల్లనే ఇది సాధ్యమైందని నాంపల్లి ఎస్ఐ లచ్చిరెడ్డి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇండియాలోనే కాదు.. పాకిస్తాన్ నుంచి కూడా ఆపరేట్ చేస్తున్నారు.ఎవరిని సైబర్ నేరగాళ్లు వదలడం లేదనీ. ఫోటోలు, వీడియోల కోసం క్లిక్ చేయండి అంటూ.. ఎస్.ఎం.ఎస్ ల ద్వారా ఫేక్ లింక్లు పంపుతున్నారనీ. కేటుగాళ్లు ట్రావెల్స్, ఛార్జీలు, రూం అద్దెలు వివరాల కోసం క్లిక్ చేయండి అంటూ లింక్లు పంపుతున్నారు. 10 రూపాయల నుంచి 100 రూపాయల దాకా పంపే అద్భుత అవకాశం అంటూ మరికొన్ని లింక్లను సోషల్ మీడియాలో ఎస్.ఎం.ఎస్ ల ద్వారా పంపుతున్నారు. ఇలాంటి ఫేక్ లింక్లపై క్లిక్స్ చేస్తే చాలు.. వెంటనే యూజర్ల మొబైల్ ఫోన్ హ్యాక్ చేస్తారని హెచ్చరిస్తున్నారు సైబర్ క్రైమ్ పోలీసులు. మీకు తెలియకుండానే.. మొబైల్లో వైరస్ సాఫ్ట్వేర్స్ ఇన్స్టాల్ చేస్తారు. బ్యాంక్ అకౌంట్లను హ్యాక్ చేసి.. అందులో ఉన్న డబ్బును వైరస్ సాఫ్ట్వేర్స్ ఇన్స్టాల్ చేస్తారు. బ్యాంక్ అకౌంట్లను హ్యాక్ చేసి.. అందులో ఉన్న డబ్బును కొల్లగొడుతున్నారు సైబర్ నేరగాళ్లు. అందుకే ఫేక్ లింక్స్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైం పోలీసుల హెచ్చరిస్తున్నారు.ఎవరూ కూడా ఇలాంటి లింక్లపై క్లిక్ చేయకూడదని సూచిస్తున్నారు. ఆథరైజ్డ్ వెబ్సైట్స్ లేదా యాప్స్ మాత్రమే బుక్ చేసుకోవాలని సూచిస్తున్నారు. ఇండియాలోనే కొన్ని ఏరియాల్లో తిష్టవేసిన సైబర్ క్రిమినల్స్ ఇలాంటి ఫేక్ లింక్స్ పంపుతూ జనాన్ని బురిడీ కొట్టిస్తున్నారు. నాంపల్లి మండల పోలీస్ స్టేషన్ పరిధిలోనీ ఎస్ఐ లచ్చిరెడ్డి అవగాహన కార్యక్రమంలో ప్రజలకు సైబర్ నేరగాళ్లతో జాగ్రత్తగా ఉండాలనీ సూచించారు



## అక్రమంగా ఇచ్చిన ఉద్యోగాలపై వెంటనే చర్యలు తీసుకోవాలి

## బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్

దామరచర్ల మండలం.మార్చి 23.(జనసముద్రం న్యూస్):

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి బీసీ గురుకులాల్లో కలెక్టర్ ఉత్తర్వులు లేకుండా ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా పాత బీసీ గురుకులం సెక్రటరీ బదిలీ అయిన తర్వాత సుమారు 20 మందిని ల్యాబ్ అసిస్టెంట్ గా మరియు కంప్యూటర్ అసిస్టెంట్ గా అక్రమంగా నియమించిన విషయంపై నూతన తెలంగాణ రాష్ట్ర బీసీ గురుకులం సెక్రటరీకి బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఫిర్యాదుచేశారు.ఇట్టి సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ మాట్లాడుతూ పాత సెక్రెటరీ బదిలీ అయిన తర్వాత ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా,తన ఇష్టానుసారంగా జిల్లా కలెక్టర్ పర్మిషన్ లేకుండా,జిల్లా కలెక్టర్ సెలెక్ట్ చేసినటువంటి అవుట్ సోర్సింగ్ ఏజెన్సీలను పక్కనపెట్టి ఎలాంటి ఆర్డర్ కాపీ లేకుండానే డైరెక్టుగా ప్రిన్సిపాల్ లకు ఫోన్లు చేసి సుమారు 20 పోస్టులను నింపడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.తక్షణమే విచారణ జరిపి వారినందరినీ తొలగించాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.జిల్లా కలెక్టర్ కి మరియు ఉమ్మడి నల్గొండ జిల్లా గురుకుల ఆర్ సిఓ కి కనీస సమాచారం లేకుండా ఒక బదిలీ అయిన సెక్రటరీ ఫోన్ చేస్తే ఆ ఫోన్ కాల్ ఆధారంగా ప్రిన్సిపాల్ ఏ విధంగా ఉద్యోగాలను నింపుతారని ప్రశ్నించారు.ఇట్టి కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి రాజేష్ కుమార్,కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నాయకులు శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్ కే ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చి:2

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో శనివారం రోజున ఘనంగా భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్, గారి వర్ధంతి సందర్భంగా మునగాల కొండల్ రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించడం జరిగింది.ఏబీవీపీ నాయకులు కళాశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ భగత్ సింగ్ పేరు వింటే చాలు ప్రతి భారతీయుడి గుండె గర్వంతో ఉప్పొంగుతుంది.. రోమాలు నిక్కబొడుచుకుంటాయి. చిన్నతనం నుంచి స్వాతంత్ర కాంక్షతో రగిలిపోయి బ్రిటిషర్లపై తిరుగుబాటు చేసి భరతమాత కోసం 23 ఏళ్ల వయసులోనే ఉరి కొయ్యను ముద్దాడిన వీరుడతడు. 1931, మార్చి 23న రాత్రి 7.30 గంటలకి నాటి బ్రిటిష్ పాలకులు భగత్ సింగ్తో పాటు విప్లవ యోధులు సుఖ్ దేవ్, రాజ్ గురులను హుస్సైన్వాలా జైల్లో ఉరి తీశారు ఈ ముగ్గుర్ని ఉరి కొయ్యల ముందు వరుసగా నిలబెట్టగా.. వీరు ఏ మాత్రం అధైర్యపడకపోగా చిరునవ్వుతో మృత్యువును ఆహ్వానించారు భరతమాతను దాస్యశృంఖలాల నుంచి విడిపించడం కోసం భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు ప్రాణత్యాగం చేసిన రోజును షహీద్ దివాస్గా జరుపుకొంటూ.. ఈ వీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటున్నాము.దేశ స్వాతంత్ర్యోద్యమంపై చెరగని ముద్ర వేసిన విప్లవకారుడిగా పేరొందిన భగత్ సింగ్ పంజాబ్లోని ఖత్కర్ కలాన్ అనే గ్రామంలో 1907, సెప్టెంబరు 28న జన్మించారు. ప్రస్తుతం ఈ ప్రాంతం పాకిస్తాన్లో ఉంది. అతడి తల్లిదండ్రులు కిషన్ సింగ్, విద్యావతి. భగత్ సింగ్ తాత అర్జున్ సింగ్. స్వామి దయానంద సరస్వతి అనుచరుడు ఆయన హిందూ సంస్కరణ ఉద్యమంలోనూ పాల్గొన్నాడు అంటూ ఆ అమరవీరుల ప్రాణ త్యాగాలతో ఏర్పడ్డ మన భారతదేశం మనం ఈరోజు స్వేచ్ఛగా చదువుకోగలుగుతున్నాము మనం కూడా మన భారతదేశంలో ముందుకు తీసుకెళ్లడానికి ప్రతి ఒక్క విద్యార్థి ప్రయత్నం చేయాలి అంటూ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి లింగాల రాకేష్, యలమల గోపీచంద్ , నగర వైస్ ప్రెసిడెంట్ అంకురి శ్రీకాంత్, కళాశాల అధ్యక్షుడు దమ్ముజు అమితేజ్, సిద్ధు, రాము, భరత్ కళాశాల గర్ల్స్ ఇంచార్జ్ , రేణుక , సంగీత, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.




## జాతీయ మాల మహానాడు రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా(మార్చి.23) జనసముద్రం న్యూస్ మేడ్చల్ నియోజకవర్గం ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధి ఎన్ఎఫ్సీ నగర్ నగర్ లో జాతీయ మాల మహానాడు రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి బైరు రమేష్, తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్,జాతీయ ఉపాధ్యక్షులు మన్నే బాబురావు, పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు, ఈ సందర్బంగా రాష్ట్ర అద్యక్షులు పిల్లి సుధాకర్ మాట్లాడుతూ మహనీయుల జయంతి ఏప్రిల్ 3 నుండి రాజ్యాంగ రక్షణ యాత్ర అలంపూర్ జోగులాంబ నుండి తెలంగాణ వ్యాప్తంగా జరగనున్న యాత్ర రాజ్యాంగాన్ని మార్చాలనే శక్తులను నిర్వీర్యం చేయడానికే ఈ యాత్ర.మనువాద వారసులను తరిమి కొట్టడానికి బుద్ధి జీవులు ఏకం కావాలి.పాత ఉమ్మడి పది జిల్లాలతో కలుపుకొని 8 రోజులు ఈ యాత్ర కొనసాగుతుంది అని, ఏప్రిల్ 8న హైదరాబాద్ లో రాజ్యాంగ రక్షణ యాత్ర ముగింపు ఉంటుంది కాబట్టి మాల సోదరులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని సూచించారు.ఈ సమావేశం లో జాతీయ ప్రధాన కార్యదర్శి బైరి రమేష్,జాతీయ ఉపాధ్యక్షులు మన్నె బాబురావు,పొలిట్ బ్యూరో చైర్మన్ అశోద భాస్కర్,రాష్ట ప్రధాన కార్యదర్శి ఉదండపురం సత్యనారాయణ,మేడి అంజయ్య, రాష్ట ఉపాధ్యక్షులు చిప్పల నర్సింగ రావు, రాష్ట్ర కోఆర్డినేటర్ ర్యాఖం శ్రీరాములు,రాష్ట అధికార ప్రతినిధి బ్యాగరి వెంకట స్వామీ,రాష్ట జై బీమ్ సైనిక్ దళ్ కన్వీనర్ ఆసాది పురుషోత్తం,రాష్ట కార్యదర్శి నాయకోటి రవికాంత్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం మహేష్,వైస్ ప్రెసిడెంట్ ఆంజనేయులు,మండల అధ్యక్షులు గనుమల మల్లేష్, ప్రధాన కార్యదర్శి గుమ్మడి మురళి మోహన్,దమ్మైగూడ మున్సిపల్ అధ్యక్షుడు పరశురాం,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉద్దండపురం సత్యనారాయణ,యాదాద్రి భువనగిరి జిల్లా కోశాధికారి మంతూరి గోపి,మాల సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామికి నిత్య నిజాభిషేకం

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.23,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి శనివారం ఉదయం నిత్య నిజాభిషేకం ఘనంగా నిర్వహించారు.స్వామివారికి సుప్రభాత సేవ అనంతరం బిందతీర్థంతో గర్భాలయ ప్రదక్షణ నిర్వహించి పాలు,పెరుగు,పంచదార పంచామృతాలతో పాటు సుగంధ ద్రవ్యాలతో నిజాభిషేకం వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని శ్రీవారిని దర్శించుకుని పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు.



# సి.డి.పి.ఓ లావణ్య ఆధ్వర్యంలో మేళ్ల వాయి అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వడా కార్యక్రమం

జన సముద్రం న్యూస్ నాంపల్లి మార్చి 23నాంపల్లి మండల పరిధిలో మెళ్ళవాయి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి సిడిపిఓ లావణ్య హాజరై చిరుధాన్యాలు సంపూర్ణ ఆరోగ్యం, ప్రాముఖ్యత గురించి, తల్లులకి పోషక విలువలు, గురించి తల్లిపాల ప్రాముఖ్యత , చిరుధాన్యాలు వంటల ప్రదర్శన మరియు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ డాక్టర్ దత్తాత్రేయ, విజయలక్ష్మి సూపర్వైజర్, ఏఎన్ఎం రేణుక, గ్రామపంచాయతీ సెక్రటరీ సయ్యద్ బాబా, అంగన్వాడీ టీచర్స్ స్వప్న, సుగుణ, రజిత, జయమ్మ, ఆయాలు, తల్లులు, గర్భిణీలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



## వెంకటి తండా , పోలేపల్లి లో ఎన్ ఎస్ ఎస్ స్పెషల్ క్యాంప్

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చి:23స్థానిక ఎం కే ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల , దేవరకొండ ఆధ్వర్యంలో ఎన్ ఎస్ ఎస్. స్పెషల్ క్యాంప్ పోలేపల్లి మరియు వెంకటి తండా లో గత 4 రోజుల నుండి నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా 23/03/24, శనివారం ఎన్ ఎస్ ఎస్. యూనిట్ 1 మరియు 2, క్లీన్ అండ్ గ్రీన్ చేయడం జరిగింది, ఇంకా ఎం ఎల్ హెచ్ పీ. డాక్టర్ శ్వేత వాలంటీర్స్ కు హైట్ అండ్ వైట్ మరియూ బీపీ చెక్ చేసి ట్యా బ్లెట్ లుఇవ్వడం జరిగింది.మధ్యాహ్నం ఎంకే అర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్టాఫ్ వెంకటేష్,డాక్టర్ కే రేణుక టైం మేనేజ్మెంట్ మరియూ ఆల్కహాల్ రహిత సమాజం కావాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు మరియూ ఎన్ ఎస్ ఎస్.ప్రోగ్రాం ఆఫీసర్ లు డాక్టర్ వి మకట్ లాల్ , యస్ కే ఆరిఫా పాల్గొనడం జరిగింది.



## ఇరు వర్గాల మధ్య ఘర్షణ ఒకరు ... మరొకరికి తీవ్ర గాయాలు



చింతపల్లి మార్చి 23 (జన సముద్రం న్యూస్ చింతపల్లి )సంచార జాతులకు చెందన ఇరు వర్గాల మధ్య ఘర్షణ తలెత్తి ఒకరి హత్యకు దారి తీసిన సంఘటన చింతపల్లి మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపి న వివరాలు ప్రకారం మండలంలోని తీదేడు గ్రామంలో గత కొంతకాలంగా సంపంగి ఎల్లయ్య సంపంగి కోటేష్, ఆలకుంట్ల రాజు వయసు 35 సంవత్సరాలు గ్రామంలో ఒకే దగ్గర నివాసం ఉంటూ బండలు, కంకర కొట్టి జీవనం కొనసాగిస్తున్నారు. అయితే వారు చేసే పని వద్ద, సంపంగి కోటేష్ కు, ఆలకుంట్ల రాజుకు శుక్రవారం ఘర్షణ పడ్డారు. దీంతో ఆ విషయమై రాజును ప్రశ్నించేందుకు గ్రామంలో కొత్తగా నిర్మిస్తున్న పశువుల దావఖాన సమీపంలో మాట్లాడుతుండగా రాజును కొటేషన్ బ్లేడ్ తో మెడ కోశాడు, దీంతో పక్కనే ఉన్న కోటేష్ తండ్రి అయిన సంపంగి ఎల్లయ్య కోపోద్రిక్తుడై తన చేతిలో ఉన్న కర్రతో రాజు తలపై బలంగా కొట్టాడు. దీంతో రాజు స్పృహ తప్పి కింద పడిపోయాడు. అంతటితో ఆగకుండా రాజును బండరాయితో కాళ్లపై మోదడంతో తీవ్ర రక్తస్రావమై రాజు రాత్రి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య ఒక కూతురు ఇద్దరు కుమారులు కలిగి ఉన్నారు. సంఘటన విషయం తెలుసుకున్న దేవరకొండ డిఎస్పి గిరిబాబు, నాంపల్లి సిఐ నవీన్ కుమార్, చింతపల్లి ఎస్ఐ బి యాదయ్యలు గ్రామాన్నిసందర్శించి వివరాలను సేకరించారు. రాజు మృతదేహాన్ని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి భార్య దేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.23,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ వలిగొండ మండలం ఆరూర్ గ్రామంలో భగత్ సింగ్ రాజు గురు సుఖదేవ్ వర్ధంతిల సందర్భంగా అఖిలభారత యువజన సమాఖ్య మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వలిగొండ తహసీల్దార్ పి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

జన సముద్రం న్యూస్ గాంధారి గాంధారి మండలం మొండి సడక్ నర్సాపూర్ గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ సోమరి పెట్ రవి మదన్ మోహన్రావు చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితుడై తనతోపాటు నరసాపూర్ గ్రామాన్ని పెద్ద ఎత్తున కార్యకర్తలతో మదన్ మోహన్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారురవి మాట్లాడుతూ మా గ్రామానికి సీఎం మొదటగా 10 కోట్ల రూపాయలు ప్రతి నియోజకవర్గానికి కేటాయించిన సందర్భంలో నాలుగు కోట్ల 50 లక్షల రూపాయలు మా గ్రామానికి బీటీ రోడ్డు సాంక్షన్ చేయించినందుకు కృతజ్ఞతతో నాతోపాటు మా గ్రామానికి చెందిన సుమారు 50 మంది కార్యకర్తలతో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషకర విషయం అని చెప్పుకొచ్చారు. గతంలో ఎంతమంది ఎమ్మెల్యేలు పనిచేసిన మా గ్రామాన్ని గుర్తించలేదని మారుమూల గ్రామమైన మా నర్సాపూర్ గ్రామం గుర్తించి మాకు బీటీ రోడ్డు సాంక్షన్ చేయించినందుకు ఎమ్మెల్యే కు మా గ్రామం ఎప్పుడు రుణపడి ఉంటదని అన్నారు.



## రైల్వేకోడూరు వెంకటరెడ్డి పల్లికి చెందిన “చమర్తి సుదర్శన్ రాజు” భౌతిక్కాయనికి పూలమాలవేసి, నివాళులర్పించిన “టిడిపి యువ నాయకుడు ముక్క సాయి వికాస్ రెడ్డి”

### చిట్వేల్ మండలం” ఓబిలి వేణుగోపాల్ రెడ్డి” భౌతికయానికి పూలమాలవేసి నివాళులర్పించిన” టిడిపి యువ నేత ముక్కా సాయి వికాస్ రెడ్డి”

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ :-మార్చి 23 జన సముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో రైల్వే కోడూరు మండలం వెంకట్ రెడ్డి పల్లి గ్రామంలో అకస్మాత్తుగా మరణించిన చమర్తి సుదర్శన్ రాజు భౌతికాయనికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన “తెలుగుదేశం యువనేత ముక్క సాయి వికాస్ రెడ్డి”చిట్వేలు మండలం ఎం గొల్లపల్లికి చెందిన ఓబిలి వేణుగోపాల్ రెడ్డి స్వర్గీయులైనారు, ఈ విషయం తెలుసుకొని ముక్క ఫౌండేషన్ అధినేత టిడిపి ఇంచార్జ్ ముక్క రూపానంద రెడ్డి గారి తనయుడు “ముక్క సాయి వికాస్ రెడ్డి” అక్కడికి వెళ్లి వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారు భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగినదిఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు శంకర్రాజు, సుబ్రహ్మణ్యం రాజు, చైతన్య రాజు, మోహన్ రాజు, మధుసూదన్ రాజు, సుబ్బరామరాజు, వెంకట్రాజు జనార్దన్ రాజు, తిరుపాల్రెడ్డి, ముద్దా రామచంద్రారెడ్డి రంగారెడ్డి, రాజగుంట సర్పంచ్ నరసింహ, శివప్రసాద్ రాజు బత్తిని వేణుగోపాల్ రెడ్డి ,ముక్క వారి పల్లి సర్పంచ్ అర్వ శ్రీధర్ సాలవ రమణ రాజు, పోలసాని కిరణ్ కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు